
News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :324 | ఖమ్మం | మంగళవారం జనవరి 7, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# దేశంలోకి హెచ్ఎంపీవీ

## కర్ణాటక, గుజరాత్‌లలో ముగ్గురికి వైరస్

### బాధితులంతా ఏడాదిలోపు చిన్నారులే
### ధ్రువీకరించిన ఐసీఎంఆర్
### అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

చైనాలో హెచ్ఎంపీవీ కలకలం సృష్టిస్తోన్న వేళ.. భారత్‌లో ఆ వైరస్‌ను గుర్తించారు. కర్ణాటకలో రెండు కేసులు వెలుగు చూసినట్లు ఐసీఎం ఆర్ వెల్లడించింది. గుజరాత్‌లో ఒక కేసు నమోదైంది. బెంగళూరులో 3, 8 నెలల వయసున్న ఇద్దరు చిన్నారు లకు వైరస్ నిర్ధరణ కాగా.. అహ్మదాబాద్‌లో రెండు నెలల బాలుడికి వైరస్ సోకినట్లు తేలింది. "దేశవ్యాప్తం గా శ్వాసకోశ వ్యాధుల విషయంలో ఐసీఎంఆర్ సాధారణ పర్యవేక్షణలో భాగంగా ఈ రెండు కేసులు వెలుగు చూశాయి" అని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఈ వైరస్ వ్యాప్తిలో ఉందని, దానికి సంబంధించిన కేసులు నమోదయ్యాయని తెలిపింది. దీనిపై ఆందోళన అవసరం లేదని పేర్కొంది. కాగా.. బెంగళూరులో మూడు నెలల

వివరాలు 2లో..

### మాస్క్ మస్ట్!

మళ్లీ కరోనా కాలం నాటి జాగ్రత్తలు పాటించాల్సిన సమయం వచ్చిందని వైద్యాధికారులు చెబుతున్నారు. కచ్చితంగా అందరూ మాస్కులు ధరించాలని సూచిస్తున్నారు. భౌతిక దూరం పాటించాలని, షేక్ హ్యాండ్స్ ఇవ్వొద్దని సూచిస్తున్నారు. జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి, ముక్కుదిబ్బడ వంటి లక్షణాలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.



➤ రూ. 700 కోట్ల వ్యయంతో ఆరాంఘర్ - జూపార్క్ మధ్య వంతెన
➤ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
➤ 4.08 కి.మీ పొడవుతో 6 లేన్లుగా అందుబాటులోకి..



# హైదరాబాద్ అభివృద్ధే.. తెలంగాణ అభివృద్ధి

## ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

- పాతబస్తీ అభివృద్ధి, మెట్రోపై మజ్లిస్ పార్టీతో చర్చిస్తాం
- ఫ్లైఓవర్‌కు మన్మోహన్ సింగ్ పేరు
- ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేస్తామన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్ లో రెండో అతిపెద్ద ఫ్లైఓవర్ అందుబాటులోకి వచ్చింది. అరాంఘర్ – జూపార్క్ ఫ్లైఓవర్ ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి హాజరయ్యారు.స్ట్రాటజిక్ రోడ్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం(ఎస్ఆర్‌డీపీ)లో భాగంగా ఆరాంఘర్ నుంచి జూపార్క్ వరకు ఈ ఫ్లైఓవర్ నిర్మించారు. ఈ ఫ్లైఓవర్‌పనులు 2021లో ప్రారంభమైనప్పటికీ పలు కారణాల వల్ల ప్రారంభానికి జాప్యం జరుగుతూ వచ్చింది. దీని అంచనా వ్యయం రూ.636.80 కోట్లు అయినప్పటికీ పనులు పూర్తయ్యే సరికి ఖర్చు రూ.799 కోట్లకు చేరింది. ఈ ఫ్లైఓవర్ ను 24 మీటర్ల వెడల్పు, ఆరు లేన్లతో 4.08 కిలోమీటర్ల పొడవుతో నిర్మించారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే జూపార్క్ నుంచి ఆరాంఘర్ మీదుగా శంషాబాద్ ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్ట్, మహబూబ్‌నగర్, కర్నూలు, అనంతపురం, బెంగళూరుకు రాకపోకలు సాఫీగా సాగుతాయి. అలాగే ప్రస్తుతమున్న తాడ్‌బన్, దానమ్మహట్స్, హసన్ నగర్ జంక్షన్ల లోని ట్రాఫిక్ సిగ్నళ్లు వద్ద ఎక్కడా ఆగకుండా నేరుగా వెళ్లిపోయేందుకు వీలుంటుంది. జూపార్క్‌కు వచ్చే సందర్శకులకు, పాతబస్తీ వైపు వెళ్లే వాహనాలకు ప్రయాణం ఈజీ అవడంతోపాటు, సమయం ఆదా కానుంది. తెలంగాణ ఏర్పడిన తరువాత హైదరాబాద్‌లో నిర్మించిన అత్యధిక పొడవైన ఫ్లైఓవర్ గా దీన్ని చెప్పవచ్చు

వివరాలు 2లో..

# ఏసీబీ ఆఫీసు వద్ద అరగంట హై డ్రామా..

## వాగ్వాదం.. వెనుదిరిగి వెళ్లిన కేటీఆర్

- లాయర్లతో వస్తానన్న కేటీఆర్..
- వద్దని వారించిన ఆఫీసర్లు
- హైకోర్టుకు వెళ్తామంటున్న ఏసీబీ ఆఫీసర్లు
- దర్యాప్తునకు సహకరించాలని కోర్టు చెప్పినా వినలేదంటున్న అధికారులు
- అడ్వొకేట్లను తీసుకెళ్లడం రాజ్యాంగపరమైన హక్కు అంటున్న కేటీఆర్
- ఫార్ములా ఈ కేసులో జరగని కేటీఆర్ విచారణ

వివరాలు 2లో..



హైదరాబాద్: ఫార్ములా ఈ రేసు కేసులో ఇవాళ్టి విచారణకు హైడ్రామా మధ్య కేటీఆర్ దుమ్మా కొట్టారు. ఉదయం నందినగర్ నుంచి బయల్దేరిన కేటీఆర్ ఏసీబీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో కార్యాలయం వద్ద ఆయన తరఫు న్యాయవాదిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో

# త్వరలో బుల్లెట్ రైలు


- ఆధునిక మౌలిక సదుపాయాల కల్పనకు యజ్ఞం చేస్తున్నాం
- ఎక్స్‌ప్రెస్ వేలు, మెట్రోలు, ఎయిర్‌పోర్టులకు అనుగుణంగా రైళ్ల వేగం పెంచుతున్నాం
- చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో స్థానికంగా పారిశ్రామికాభివృద్ధికి బీజం: ప్రధాని మోదీ
- దిల్లీ నుంచి వర్చువల్‌గా టెర్మినల్ జాతికి అంకితం

వివరాలు 2లో..

దేశంలో ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన కోసం యజ్ఞం జరుగుతోందని, బుల్లెట్ రైలు పరుగులు పెట్టే చారిత్రక రోజు దగ్గర్లోనే ఉందని ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. అన్ని ప్రాంతాలకు అత్యధిక వేగంతో కూడిన రైళ్లను నడపడంతోపాటు ప్రయాణికుడికి తొలిస్టేషన్ నుంచి గమ్యస్థానం వరకు మరచిపోలేని ప్రయాణ అనుభూతిని మిగిల్చేలా సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ఓఆర్ఆర్‌కు అనుసంధానం చేయడం ద్వారా పారిశ్రామిక అభివృద్ధి మరింత వేగవంతమయ్యేందుకు పునాదులు పడతాయన్నారు. జమ్మూ రైల్వే డివిజన్ ప్రారంభం, తూర్పు కోస్తా రైల్వే రాయగడ డివిజన్ భవన




## హెచ్ఎంపీవీ వైరస్... అప్రమత్తమైన ఏపీ...
# చంద్రబాబు టెలికాన్ఫరెన్స్



- కర్ణాటక, గుజరాత్‌లో హెచ్ఎంపీవీ కేసులు
- వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో సీఎం టెలికాన్ఫరెన్స్
- ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన
- ఏపీలో కేసులు నమోదు కాలేదని వెల్లడి

వివరాలు 2లో..

## వెనక్కి తగ్గని ఏసీబీ.. కేటీఆర్‌కు
# మరోసారి నోటీసులు




హైదరాబాద్: ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో ఏసీబీ దూకుడు పెంచింది. ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేసింది. తాజాగా జారీ చేసిన నోటీసులో

వివరాలు 2లో..

## 6 గంటలు..
# 25 ప్రశ్నలు

- వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి సుదీర్ఘ విచారణ
- కాకినాడ సీపోర్ట్, సెజ్‌ను లాగేసుకున్న కేసులో ప్రశ్నలు సంధించిన ఈడీ
- 'తెలియదు.. సంబంధం లేదు' అంటూ తప్పించుకునేలా సమాధానాలు



విలువైన వాటాలను కేవీ రావు నుంచి బలవంతంగా లాగేసుకున్న కేసులో వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ఇలా ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కేసులో ఆయన రెండో నిందితుడు (ఏ2)

వివరాలు 2లో..

## రఘురామ నివాసంలో కార్యకర్తలతో
# భేటీ అయిన నారా లోకేశ్



- ఉండి నియోజకవర్గంలో నారా లోకేశ్ పర్యటన
- రఘురామ నివాసంలో టీడీపీ కార్యకర్తలకు దిశానిర్దేశం
- కార్యకర్తలకు అత్యంత విలువనిచ్చే పార్టీ టీడీపీయేనని స్పష్టీకరణ

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఉండి నియోజకవర్గ పర్యటనలో భాగంగా అమిరంలోని శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు నివాసాన్ని మంత్రి లోకేశ్ సోమవారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన

వివరాలు 2లో..



# ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

- ఈ నెల 8న విశాఖ వస్తున్న ప్రధాని మోదీ
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న ప్రధాని
- ప్రధాని పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన నాదెండ్ల, అనిత

ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెల 8న విశాఖ పర్యటనకు వస్తుండడం తెలిసిందే. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో, మోదీ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఆహార మరియు పౌర సరఫరాల

వివరాలు 2లో..

# దేశంలోకి హెచ్ఎంపీవీ వైరస్ కలకలం..

- మొదటి పేజీ తరువాయి

చిన్నారి వైరస్ నుంచి కోలుకొని ఆస్పత్రి నుంచి డిశ్చార్జి కాగా.. మరో చిన్నారి చికిత్స పొందుతోంది.ఇదిలాఉంటే.. రాజస్థాన్‌కు చెందిన రెండునెలల బాలుడు శ్వాసకోశ సమస్యలతో అహ్మదాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేరాడు. పరీక్షించిన వైద్యులు హెచ్ఎంపీవీ పాజిటివ్‌గా గుర్తించారు. అయితే, డిసెంబర్ 26న దీనిని గుర్తించినప్పటికీ.. ఈ విషయాన్ని సదరు ప్రైవేటు ఆసుపత్రి ఆలస్యంగా తెలియజేసిందని అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జ్ వైద్యాధికారి భావిన్ సోలంకీ వెల్లడించారు. ప్రస్తుతం అతడిని ఐసోలేషన్‌లో ఉంచామన్నారు. హెచ్ఎంపీవీ బయటపడిన నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గుజరాత్ ఆరోగ్యశాఖ మంత్రి రిషికేశ్ పాటిల్ వెల్లడించారు. అయితే వైరస్ వెలుగు చూసిన దేశాల్లో వీరి కుటుంబాలు ఎలాంటి ప్రయాణాలు చేయలేదని తెలిపింది. చైనాలో కనిపించిన రకం ఇదీ ఒకటేనా..? కాదా..? తెలియాల్సి ఉంది. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారినపడే అవకాశాలు ఎక్కువ.చైనాలో హ్యూ మన్ మెటానిమోవైరస్ సహా పలు శ్వాసకోశ వ్యాధులు విజృంభి స్తున్నాయన్న వార్తలతో భారత్ ఇప్పటికే అప్రమత్తమైంది. ఇటీవలే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించింది. శీతాకాలంలో చోటుచేసుకున్న మార్పుల కారణంగానే చైనాలో ఇన్‌ఫ్లూయెంజా, ఆర్ఎస్‌వీ, హెచ్ఎంపీవీ తరహా వైరస్‌లు వ్యాప్తి చెందుతున్నాయని జేఎంజీ తేల్చింది. భారత్‌లో అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. ముందస్తుచర్యల్లో భాగంగా ఇప్పటికే వివిధచోట్ల ఆర్ఎస్‌వీ, హెచ్ఎంపీవీ తదితర పరీక్షలు చేస్తున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఒకవేళ శ్వాసకోశ వ్యాధులు అనుకోకుండా పెరిగినా ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపింది.

# హైదరాబాద్ అభివృద్ధే.. తెలంగాణ అభివృద్ధి

- మొదటి పేజీ తరువాయి

. ఉమ్మడి రాష్ట్రంలో పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్ వే 2009 లో అందుబాటులోకి వచ్చింది. ఇది11.66 కిలోమీటర్ల పొడవుతో 4 లేన్లతో నిర్మించారు. అప్పట్లో ఎయిర్ పోర్టుకి వెళ్లేవారికి ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండేందుకు దీన్ని ఫ్లైఓవర్ ని నిర్మించారు. ఆ తరువాత 3 కిలోమీటర్ల పొడవుతో 4 లేన్లతో కొత్తగూడ ఫ్లైఓవర్ నిర్మించారు.

అయితే ఇప్పుడు ఆరాంఘర్ ఫ్లైఓవర్ 4.08 కిలోమీటర్ల పొడవుతో 6లేన్లలో అందుబాటులో వస్తుంది. ప్రస్తుతం సిటీలో అతిపెద్ద రెండో ఫ్లైఓవర్ ఇదే.

**హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎంఐఎంతో కలిసి పనిచేస్తాం: సీఎం రేవంత్**

హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎంఐఎంతో కలిసి పనిచేస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మోదీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడుతా.. అసదుద్దీన్ ఓవైసీతో కలావల్సి వస్తే కలుస్తానని చెప్పారు. కాంగ్రెస్ ,ఎంఐం కలిసి హైదరాబాద్ కోసం కలిసి పనిచేస్తాయన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు చేస్తామని..ఎన్నికల తర్వాత అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పనులు చేయించుకుంటామన్నారు రేవంత్.ఓల్డ్ సిటీకి మెట్రో కావాలని మోడీతో కొట్లాడి తీసుకొస్తున్నా.. ప్రధాని రాష్ట్రానికి వచ్చినప్పుడు మెట్రో విస్తరణకు సహకరించాలని కోరా అని చెప్పారు రేవంత్. ఓవైసీ బ్రదర్స్ తండ్రిబాటలోనే అబివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎంఐఎం సహకారంతో పాతబస్తీని మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు రేవంత్. పాతబస్తీలో మెట్రోను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.ఇది ఓల్డ్ సిటీ కాదు..ఒరిజనల్ సిటీ అని అన్నారు రేవంత్. గత పదేళ్లలో మెట్రో విస్తరణ పనులను పట్టించుకోలేదన్నారు. త్వరలో ఎంఐఎం ఎమ్మెల్యేలను పిలిచి నగర అభివృద్ధి కోసం చర్చిస్తామన్నారు రేవంత్. మీరాలం ట్యాంక్ పై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియంలో నిర్మిస్తామన్నారు రేవంత్.

**అరాంఘర్ ఫ్లై ఓవర్ కు మన్మోహన్ సింగ్ పేరు**

ఉమ్మడి రాష్ట్రంలోనే అతిపెద్ద ఫ్లై ఓవర్ పీవీ ఎక్స్ ప్రెస్ వే .. నగరంలోనే రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్ అరాంఘర్ ఫ్లై ఓవర్ అని అన్నారు రేవంత్. కాంగ్రెస్ హయాంలోనే పీవీ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణం జరిగిందన్నారు. మళ్లీ కాంగ్రెస్ హయాంలోనే రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగిందని గుర్తు చేశారు. మనకు మనమే పోటీ అని మరోసారి నిరూపించుకున్నాం.. అధికారంలోకి రాగానే పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తున్నామన్నారు. హైదరాబాద్ లో మెట్రో విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. నిజాములు హైదరాబాద్ ను లేక్ సిటీగా తీర్చిదిద్దారని తెలిపారు. కబ్జాదారులతో సుందరీకరణ దెబ్బతింటుందన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు పూర్తయితే రాష్ట్రం రూపురేఖలు మారిపోతయన్నారు రేవంత్. పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగాలు వస్తాయన్నారు రేవంత్..

# త్వరలో బుల్లెట్ రైలు

- మొదటి పేజీ తరువాయి

నిర్మాణానికి పునాదులు వేయడం, చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను జాతికి అంకితం చేసే కార్యక్రమాల్లో సోమవారం ఆయన ఢిల్లీ నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వర్చువల్‌గా, చర్లపల్లి టెర్మినల్ వేదికపై నుంచి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, సోమన్న, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

**వికసిత్ భారత్‌లో రైల్వేల అభివృద్ధి కీలకం**

ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ... “వికసిత్ భారత్ సంకల్పంలో రైల్వేల ప్రగతి కీలకం. రైల్వేలో సదుపాయాలు, యాత్రికులకు సౌకర్యాలు, దేశంలోని అన్ని ప్రాంతాలకు రైల్వేతో అనుసంధానం, యువతకు ఉద్యోగాలు అనే నాలుగు అంశాలపై రైల్వేను అభివృద్ధి చేస్తున్నాం. ఉత్తరాన జమ్మూ, తూర్పున ఒడిశా, దక్షిణాన తెలంగాణలోని ఈ ప్రాజెక్టులతో ఆధునిక ప్రగతికి బాటలు పడ్డాయి. జమ్మూ డివిజన్ ద్వారా హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, లేహ్, లద్దాఖ్ ప్రాంతాల ప్రజలకు లాభం చేకూరుతుంది. ఒడిశాలోనూ రూ.70 వేల కోట్లతో రైల్వే ఆధునికీకరణ జరుగుతోంది. టెర్మినల్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. చిత్రంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు, రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్

**గంటకు 180 కి.మీ. వేగంతో...**

దేశంలో ఇప్పటికే 50 రూట్లలో వందేభారత్ రైళ్లు ప్రారంభించాం. ఇటీవల వందేభారత్ స్లీపర్ రైలు ట్రయల్‌రన్‌లో గంటకు 180 కి.మీ. వేగంతో దూసుకెళ్లడం చాలా సంతోషంగా కలిగింది. ఇది కేవలం ఆరంభం. తొలి బుల్లెట్ రైలు పరుగులు తీసేరోజు ఎంతో దూరంలో లేదు. ప్రయాణికులకు చక్కటి అనుభూతిని కల్పించే లక్ష్యంతో 1,300 అమృత్ స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నాం. గత పదేళ్లలో రైల్వే కనెక్టివిటీ పెరిగింది. కొత్తగా 30 వేల కి.మీ. రైలుమార్గం వేశాం. వేల సంఖ్యలో ఆర్‌వోబీలను, ఆర్‌యూబీలను నిర్మిస్తున్నాం. విద్యుదీకరణలో నూరు శాతానికి దగ్గర్లో ఉన్నాం. కవచ్ ద్వారా రైలు ప్రమాదాలు తగ్గిస్తున్నాం. సరకు రవాణాకు డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ నిర్మిస్తున్నాం. దీనివల్ల సాధారణ రైల్వే ట్రాక్‌లపై ఒత్తిడి తగ్గి, హైస్పీడ్ రైళ్లను నడిపించే అవకాశాలు పెరుగుతాయి. రైల్వే ద్వారా మేకిన్ ఇండియాను ప్రోత్సహిస్తున్నాం.

**‘చర్లపల్లి’లో అవసరాలన్నింటికీ సూర్యశక్తి**

చర్లపల్లి టెర్మినల్‌తో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడలపై ఒత్తిడి తగ్గుతుంది. ఇక్కడ ఆధునిక ప్లాట్‌ఫాం, లిఫ్ట్, ఎస్కలేటర్‌లు ఉన్నాయి. ఈ స్టేషన్ విద్యుత్తు అంతా సూర్యశక్తి నుంచే వస్తుంది. ఓఆర్ఆర్‌కు దగ్గరగా ఉండటంతో ఇక్కడ మరింత అభివృద్ధి జరుగుతుంది.

**ఆకట్టుకుంటున్న టెర్మినల్ లోపలి భాగం**

**1000 కిలోమీటర్ల మెట్రో నెట్‌వర్క్**

దేశంలో ఎక్స్‌ప్రెస్ వేలను, మెట్రో నెట్‌వర్క్‌లను వేగంగా పెంచుతున్నాం. పదేళ్ల క్రితం నాలుగు నగరాల్లోనే ఉన్న మెట్రోరైలు సేవలు ఇప్పుడు 21 నగరాలకు విస్తరించాయి. వాటి నెట్‌వర్క్ మొత్తం 1000 కి.మీ.లకు చేరింది. ఎయిర్‌పోర్టుల్లోనూ అత్యుత్తమ సేవలు లభిస్తున్నాయి. దేశంలో 2014లో 74 ఎయిర్‌పోర్టులు ఉంటే.. ఇప్పుడు 150కి చేరాయి” అని వివరించారు.

**రైల్వే ప్రగతితో ప్రజల జీవితాల్లో వెలుగులు: గవర్నర్**

రైల్వే అభివృద్ధితో ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల పారిశ్రామికీకరణ జరిగి... సాధికారత సాధ్యమవుతుందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తెలిపారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ... “ప్రయాణ సమయం తగ్గించడం, ఆర్థిక వృద్ధి, పర్యావరణ సుస్థిరతలో రైల్వేలు ముందున్నాయి. ఇప్పటికే వందేభారత్ రైళ్లు ప్రారంభించారు. అదేవిధంగా మారుమూల ప్రాంతాలకు సైతం రైల్వే మార్గాలను విస్తరించాలి. చర్లపల్లి టెర్మినల్‌ను నిర్మించిన దక్షిణ మధ్య రైల్వే అధికారులకు అభినందనలు” అని అన్నారు.

**చర్లపల్లికి అప్రోచ్ రోడ్డు నిర్మించాలి: కిషన్‌రెడ్డి**

భారతీయ రైల్వే రూ.413 కోట్లతో నిర్మించిన చర్లపల్లి టెర్మినల్... మున్ముందు వస్తు రవాణాలో కీలకంగా మారుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. “కేంద్ర ప్రభుత్వం ఆర్‌ఆర్‌ఆర్‌కు రూ.26 వేల కోట్లు ఖర్చు చేస్తోంది. రాష్ట్రంలో 346 కి.మీ. కొత్త రైల్వేలైన్లను వేగంగా వినియోగంలోకి తీసుకువచ్చింది. చర్లపల్లి రైల్వేస్టేషన్‌కు అప్రోచ్‌రోడ్డును నిర్మించాలని గతంలో భారాస ప్రభుత్వానికి ఉత్తరాలు రాసినా స్పందించలేదు. రైల్వేస్టేషన్ నిర్మాణానికి స్థలం ఇవ్వాలని కోరినా పట్టించుకోకపోవడంతో కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి తీసుకుని నిర్మించాం. ఎంఎంటీఎస్ ప్రాజెక్టుకు ఒప్పందం మేరకు రూ.1000 కోట్లను ఇవ్వలేదు. కేంద్రాన్ని ఒప్పించి రెండోదశను ప్రారంభించాం. రెండోదశ ఎంఎంటీఎస్ రైలు ఘట్‌కేసర్‌కు ఇదే టెర్మినల్ మీదుగా వెళ్తుంది. యాదగిరిగుట్ట వరకు రైలును పొడిగిస్తాం. కొమురవల్లి మల్లన్న దర్శనానికి వచ్చే భక్తుల కోసం రైల్వేస్టేషన్ నిర్మాణం వేగంగా జరుగుతోంది. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీతో 3వేల మందికి ప్రత్యక్షంగా, వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. సికింద్రాబాద్ నుంచి ముంబయికి వందేభారత్ స్లీపర్ రైలును వేసే ప్రయత్నాలు చేస్తున్నాం. రూ.720 కోట్లతో సికింద్రాబాద్, రూ.350 కోట్లతో నాంపల్లి రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేస్తున్నాం. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు అప్రోచ్‌రోడ్డు పూర్తి చేయాలి” అని కోరారు.

# రఘురామ నివాసంలో కార్యకర్తలతో భేటీ అయిన నారా లోకేశ్

- మొదటి పేజీ తరువాయి

పార్టీ కార్యకర్తలతో లోకేశ్ మాట్లాడుతూ... నాయకుల పర్యటనల్లో ఎటువంటి హంగు, ఆర్భాటాలు వద్దని స్పష్టం చేశారు. అహంకారం , విచ్చలవిడితనం ప్రజలు అంగీకరించరని పేర్కొన్నారు. “జగన్ హయంలో జరిగిన విధ్వంసం వలన రాష్ట్రానికి తీవ్ర నష్టం కలిగింది. నెలకి రూ.4 వేల కోట్ల లోటు బడ్జెట్ తో రాష్ట్రం నడుస్తుంది. ఎన్ని ఇబ్బందులు ఉన్నా పెన్షన్ ఒకేసారి వెయ్యి రూపాయిలు పెంచాం, దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తున్నది మనమే. అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లోనే అన్న క్యాంటీన్లు తెరిచాం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం.ఇచ్చిన ప్రతి హామీ క్రమపద్ధతిలో అమలుకు కృషిచేస్తున్నాం. మనల్ని ప్రశ్నించే హక్కు జగన్ కు లేదు” అని స్పష్టం చేశారు.

**టీడీపీలోనే కార్యకర్తలకు పెద్దపీట**

కార్యకర్తలకు టీడీపీ ఇచ్చే ప్రాధాన్యత ఇతర ఏ పార్టీ ఇవ్వదు. అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాం. ఈసారి కార్యకర్తలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా సాయం అందిస్తాం. కార్యకర్తల ఆరోగ్యం కోసం కూడా ఒక కార్యక్రమం రూపొందిస్తున్నాం. కార్యకర్తల పిల్లల ఉద్యోగాల కోసం కూడా పార్టీ కార్యాలయం ద్వారా సాయం అందించేలా ఒక కార్యక్రమం రూపొందిస్తున్నాం. గత ఐదేళ్లలో చట్టాన్ని అతిక్రమించి అరాచకాలు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం. మరో నెల రోజుల్లో అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తాం. గత ఐదేళ్లు క్షేత్ర స్థాయిలో పని చేసిన వారికే ప్రాధాన్యతనిస్తాం. గ్రామ స్థాయి కార్యకర్త పోలిట్ బ్యూరో స్థాయికి తీసుకెళ్లేలా ఒక ఆలోచన చేస్తున్నాం. అందరూ ఒప్పుకుంటే దానిపై నిర్ణయం తీసుకుంటాం.

రెండు పర్యాయాలు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్ళాలి లేదా ఉన్న పదవి నుంచి వైదొలగి ఒక టర్మ్ ఖాళీగా అయినా ఉండాలి. ఆ మేరకు పార్టీ నిర్ణయం తీసుకుంటే నేను , కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వచ్చే విడత పదవి తీసుకోకుండా సామాన్య కార్యకర్తగా పార్టీ కోసం పనిచేయాల్సి ఉంటుంది. ఈ విధానం ద్వారా క్షేత్ర స్థాయిలో పనిచేసే వారు పోలిట్ బ్యూరో వరకూ వచ్చే అవకాశం ఉంటుంది. దీనిపై పార్టీలో నిరంతరం చర్చ జరగాలి. అప్పుడే పార్టీ పది కాలాలపాటు వర్ధిల్లుతుంది.

**శ్రీనివాసవర్మ గృహాన్ని సందర్శించిన లోకేశ్**

రఘురామ నివాసం నుంచి భీమవరంలోని కేంద్ర సహాయమంత్రి శ్రీనివాసవర్మ గృహాన్ని మంత్రి లోకేశ్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఇంటి దగ్గర మూడు పార్టీల కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “రాష్ట్రంలో గత అరాచక పాలన అంతమొందించేందుకు అన్ కండిషనల్ గా ఎన్డీయే కి మద్దతు పలికాం. అందుకే రాష్ట్ర అభివృద్ధి కి కేంద్రం కూడా సహకరిస్తుంది. రాజమండ్రి సభలో ప్రధాని ఎన్ని సీట్లు గెలుస్తాం అని అడిగితే 22 ఎంపీ సీట్లు గెలుస్తాం అని చెప్పాను, 21 సీట్లు గెలిచాం.

నాటి సైకో పాలనలో మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు నాయకులు నలిగిపోయారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే రాష్ట్రం బాగుపడుతుంది. దేశ సమగ్రత కోసం అందరూ కలిసి పనిచేయాలి. 2047 వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునేందుకు అందరూ ప్రధాని నాయకత్వాన్ని బలోపేతం చేయాలి” అని లోకేశ్ కోరారు. ఈ సమావేశంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు పులివర్తి రామాంజనేయులు (భీమవరం), కామినేని శ్రీనివాస్ (కైకలూరు) తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

- మొదటి పేజీ తరువాయి

శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష చేపట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం అధికారులతో సమావేశం నిర్వహించారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. బహిరంగ సభకు తీసుకువెళుతున్న ప్రతి ఒక్కరిని మరల సురక్షితంగా వారి గ్రామంలో దించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ బస్సులు పర్యవేక్షణకు సంబంధించి కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగులో ఇబ్బందులు రాకుండా సమన్వయం చేసుకోవా లని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, అందరి సహకారంతో మోదీ పర్యటన విజయవంతం చేద్దామన్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, మండలాల నుంచి వచ్చే వాహనాలు ట్రాఫిక్ నియంత్రణపై ముందస్తు ప్రణాళిక తయారు చేసుకోవాలని, రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## హెచ్ఎంపీవీ వైరస్... అప్రమత్తమైన ఏపీ... చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

హెచ్ఎంపీవీ వైరస్‌పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వైద్య శాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. హెచ్ఎంపీవీ వైరస్ కేసులపై ఆయన అధికారులను అడిగారు. అయితే ఏపీలో ఎలాంటి అనుమానిత కేసులు నమోదు కాలేదని అధికారులు సీఎంకు తెలిపారు.కర్ణాటకలో, గుజరాత్‌లో హెచ్ఎంపీవీ కేసులు వెలుగు చూడటంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ పూర్తి అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రాష్ట్రంలో హెచ్ఎంపీవీ కేసులు ఇప్పటి వరకు ఒక్కటి కూడా నమోదు కాలేదని అధికారులు... సీఎంకు తెలిపారు. రాష్ట్రానికి వచ్చి వెళ్లే వారిపై దృష్టి పెట్టాలని, అనుమానం ఉంటే పూర్తిస్థాయి పరీక్షలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో సీఎంతో పాటు మంత్రి మంత్రి సత్యకుమార్, వైద్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వెనక్కి తగ్గని ఏసీబీ.. కేటీఆర్‌కు మరోసారి నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

2025, జనవరి 9వ తేదీన విచారణకు రావాలని ఏసీబీ ఆదేశించింది. ఈ కేసులో కేటీఆర్ సోమవారమే (జనవరి 6) ఏసీబీ విచారణకు హాజరు కావాల్సి ఉండగా.. ఆయన విచారణకు హాజరు కాలేదు. ఏసీబీ అధికారుల ముందు హాజరయ్యేందుకు సోమవారం ఉదయం ఏసీబీ ఆఫీస్ వరకు వచ్చిన కేటీఆర్.. తనతో తన లాయర్లను అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండానే తిరిగి వెళ్లిపోయాడు. దీంతో మరోసారి ఏసీబీ కేటీఆర్ కు నోటీసులు జారీ చేసింది. మరీ నెక్ట్స్ టైమ్ అయిన కేటీఆర్ విచారణకు హాజరవుతారో లేదా చూడాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ లో ఫార్ములా ఈ కారు రేసింగ్ నిర్వహించిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహించిన ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో అవకతవకలు జరిగినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించింది. అప్పట్లో మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆదేశాలతో 55 కోట్ల రూపాయలను.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతి లేకుండా విదేశాలకు తరలించారని ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో కేటీఆర్ ఏ1గా, ఐఏఎస్ అరవింద్ ఏ2, బీఎల్ ఎన్ రెడ్డిని ఏ3 నిందితులుగా ఏసీబీ పేర్కొంది.

ఈ క్రమంలోనే సోమవారం (జనవరి 6) విచారణకు రావాలని ఏసీబీ కేటీఆర్ కు నోటీసులు జారీ చేసింది. ఆయన విచారణకు హాజరు కాకపోవడంతో మరోసారి సమన్లు పంపింది. మరోవైపు ఈ కేసును కేటీఆర్ హై కోర్టులో సవాల్ చేశారు. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను కొట్టివేయాలని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ పిటిషన్ పై ఇరు వర్గాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. జడ్జిమెంట్ వచ్చే వరకు కేటీఆర్ ను అరెస్ట్ చేయకుండా విచారణ చేసుకోవచ్చని తెలిపింది.

## ఏసీబీ ఆఫీసు వద్ద అరగంట హై డ్రామా..

- మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తనతో పాటు న్యాయవాది వస్తే నష్టమేంటని ప్రశ్నించారు. న్యాయవాదిని తీసుకెళ్లడం రాజ్యాంగం తనకు కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. అనుమతి లేదని ఏసీబీ అధికారులు తెలుపడంతో లిఖిత పూర్వకంగా ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ క్రమంలో అరగంట పాటు హైడ్రమా కొనసాగింది. దీనిపై రోడ్డుపైనే తన స్పందనను రాతపూర్వకంగా ఏసీబీ అధికారులకు అందజేశారు. ఈ మేరకు ఏసీబీ అధికారుల నుంచి రిసీవ్డ్ కాపీ తీసుకొని విచారణకు హాజరు కాకుండానే వెళ్లిపోయారు. ఈ లేఖలో తాను దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై హైకోర్టు తీర్పు ఇచ్చే వరకు విచారణ వాయిదా వేయాలని కోరారు. డిసెంబర్ 18వ తేదీన తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను హైకోర్టులో సవాలు చేసిన అంశాన్ని లేఖలో ప్రస్తావించారు. డిసెంబర్ 31వ తేదీన తుది వాదనలు ముగిసిన ఈ అంశంలో హైకోర్టు తన తీర్పును రిజర్వు చేసిందని పేర్కొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ. కేసులో ఏసీబీ కూడా ప్రతివాదిగా ఉన్నారని, ఈ అంశంలో సుదీర్ఘమైన వాదనలను వినిపించిన ఏసీబీ అని గుర్తు చేశారు. హైకోర్టు తన తీర్పును రిజర్వ్ చేసి ఏ క్షణమైనా తీర్పును ప్రకటించే అవకాశం ఉన్న సందర్భంలో తనకు ఏసీబీ నోటీసు ఇచ్చిందని చెప్పారు. మొన్నఏసీబీ తనకు ఇచ్చిన నోటీసులో ఇవాళ సమాచారం అందించాలని, సమాచారంతోపాటు, డాక్యుమెంట్లను అందివ్వాలని ఏసీబీ కోరిందని చెప్పారు. ఏ అంశాల పైన సమాచారం కావాలో అన్న విషయాన్ని ఏసీబీ నోటీసులో స్పష్టంగా ప్రస్తావించలేదన్న చెప్పారు. ఏయే అంశాలు తాలూకు డాక్యుమెంట్లు అడుగుతున్నారో కూడా నోటీసులో తెలపలేదని చెప్పారు.

**మరోసారి నోటీసులిస్తం**

కేటీఆర్ తీరుపై ఏసీబీ అధికారులు స్పందించారు. కేటీఆర్ కావాలనే రోడ్డుపై హైడ్రామా క్రియేట్ చేశాని చెప్పారు. న్యాయవాదులను తీసుకొని వచ్చి విచారణ నుంచి తప్పించుకునేందుకు యత్నించారని అన్నారు. హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని చెప్పారు. దర్యాప్తునకు సహకరించాలని హైకోర్టు చెప్పినా ఆయన వినలేదని ఆరోపించారు. మరోమారు కేటీఆర్ కు నోటీసులు అందజేస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు. దీనిపై హైకోర్టును సైతం ఆశ్రయించనున్నట్టు ఏసీబీ అధికారులు చెప్పారు.

## 6 గంటలు.. 25 ప్రశ్నలు

- మొదటి పేజీ తరువాయి

కావడంతో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో సోమవారం ఆయన్ను సుదీర్ఘంగా విచారించారు. ఉదయం 11 గంటలకు కార్యాలయం లోపలికి వెళ్లిన ఆయన సాయంత్రం 7 గంటలకు తిరిగి బయటకొచ్చారు. భోజన విరామ సమయం మినహాయించి దాదాపు 6 గంటల పాటు దర్యాప్తు అధికారులు ఆయన్ను ప్రశ్నించారు. మొత్తం 25 ప్రశ్నలు అడిగారు. కేవీ రావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఏపీ సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లోని అంశాలపైనే ప్రధానంగా ప్రశ్నించారు. బలవంతంగా వాటాలు లాగేసుకునేందుకు అమలు చేసిన ముందస్తు కుట్రలో విజయసాయిరెడ్డి పాత్రపై అడిగారు. ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. అత్యధిక ప్రశ్నలకు విజయసాయిరెడ్డి దాటవేత, తప్పించుకునే ధోరణిలోనే సమాధానమిచ్చారు.

**కేవీ రావుతో సంబంధం లేదు**

కేవీ రావుకు ఫోన్ చేసిన వ్యవహారంపై విజయసాయిరెడ్డిని ఈడీ ప్రశ్నించగా.. అసలు ఆయన ఎవరో తనకు తెలియదని, అతనితో ఎలాంటి సంబంధమూ లేదని సమాధానమిచ్చారు. కేవీ రావుకు తాను ఎన్నడూ ఫోనే చేయలేదని చెప్పారు.

పీకేఎఫ్ శ్రీధర్ అండ్ సంతానం ఎల్ఎల్‌పీతో మీకు పూర్వ సంబంధాలేంటి? కుట్రలో భాగంగానే స్పెషల్ ఆడిట్ కోసం ఆ సంస్థను మీరు ఎంపిక చేశారా అని ప్రశ్నించగా ఆ సంస్థను ఎందుకు ఎంపిక చేశారో నాటి ప్రభుత్వాధికారులను అడగాలని, ఆ విషయంతో తనకు ఎలాంటి సంబంధమూ లేదని జవాబిచ్చారు.

‘కేఎస్‌పీఎల్, కేసెజ్‌లలోని వాటాలను కొట్టేసేందుకు నాటి సీఎం జగన్ ప్రణాళిక రూపొందించగా, విజయసాయిరెడ్డి, విక్రాంత్‌రెడ్డి, శరత్‌చంద్రారెడ్డి అమలు చేశారు.

## నర్సింగ్ సిబ్బంది సేవలు మరువ లేనివి.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 06, నర్సింగ్ వృత్తి ఎంతో పవిత్రమైనదని, నర్సింగ్ సిబ్బంది సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. ఐ.ఎం.ఏ హాల్ నందు ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ -1, గ్రేడ్- 2 మరియు హెడ్ నర్సుల అభినందన సభలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఎంతో ఒత్తిడితో రోగులకు అందుబాటులో ఉంటూ రోగులకు సేవ చేస్తూ, రోగికి వైద్యునికి మధ్య అనుసంధానంగా వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న నర్సింగ్ సిబ్బంది సేవలను ఆయన కొనియాడారు. ఎన్ని వత్తిళ్లు ఉన్నా కూడా రోగికి వైద్యం అందించడమే లక్ష్యంగా సేవలు అందిస్తున్న నర్సులను ఆయన ప్రశంసించారు. వృత్తిలో భాగంగా ఎటువంటి సమస్యలు ఉన్న తానున్నానని వారికి భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, జిల్లాలోని టివివిపి ఆసుపత్రుల సూపరింటెండెంట్లు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ రాధా రుక్మిణి, డాక్టర్ సునీల్ మజ్నేకర్, డాక్టర్ హర్షవర్ధన్, జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధా మోహన్ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల విషయమై మరో సారి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్తా

● బీజేపీ ఎంపీ.ఈటెల రాజేందర్




సీకే న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి గంజి వాసుదేవ్, డిసెంబర్ 5: -జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల విషయమై మరోసారి కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తా అని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ.ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్(చార్మినార్) ఏరియాలోని ఖాజా షౌక్ మీటింగ్ హాల్, చౌమొహల్లా ప్యాలెస్ ఎదురుగా, మోతిగల్లి, ఖిల్వత్ ఉర్దూ ముస్కాన్ సాలర్ ఈ మిల్లట్ మెమోరియల్ ఆడిటోరియంలో జరిగిన ఎన్యు జె(ఐ)కి అనుబంధంగా ఉన్న తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీజేఏ)రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈటెల మాట్లాడుతూ...గతంలోనే తని జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల గురించి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకొని పోయినట్లు చెప్పారు. జర్నలిస్టులకు అందాల్సిన రాయితీలు అందేలా రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలన్నారు. జర్నలిస్టులు వృత్తి పరంగా దృష్టిపెట్టి, కుటుంబాలను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. సమాజం గురించి ఆలోచించే సమాజ సేవ చేసే సమాజంలో నాల్గవ స్తంభం అయిన జర్నలిస్టులు వారి వారి కుటుంబాలు బాగుండాలంటే, ప్రభుత్వాలు వారికి ఆ దించాల్సిన సహాయం అందించాలన్నారు.

జర్నలిజం కత్తిమీద సాము లాంటిదని, వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు వారి కష్టానికి ఫలితం లేకుండా పోతుందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పార్లమెంట్ లో ప్రస్తావిస్తాం అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో జర్నలిస్ట్ ల సంక్షేమం గురించి ప్రస్తావించాలని, జర్నలిస్ట్ ల సంక్షేమం గురించి ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులకు ఎలాంటి సమస్య ఉన్న కూడా తన దృష్టికి వస్తే తన పరిధిలో సహాయాన్ని చేస్తానని హామీ ఇచ్చారు. పత్రికా విలేకరులకు స్వేచ్ఛగా వార్తలను రాసే విధంగా యాజమాన్యం ప్రోత్సహిస్తే సమస్యలను మరింతగా ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా కృషి చేస్తారన్నారు.

అనంతరం మరో అతిథి చార్మినార్ ఎమ్మెల్యే జుల్ ఫెకార్ అలీ మాట్లాడుతూ...జర్నలిస్టుల కు కుల, మత, భేదాలు లేవని,సమాజాభివృద్ధికి పాటు పఫుతున్న జర్నలిస్ట్ లకు ఎప్పుడు తన వంతు సహకారం ఉంటుందన్నారు. పేద ఎమ్మెల్యేగా తనకు జర్నలిస్ట్ సమస్యలు బాగా తెలుసని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్, టీడీపీ రాష్ట్ర స్పోక్స్ మెన్, ఈ కార్యక్రమంలో టీజేఏ ఫౌండర్ ఉప్పల లక్ష్మణ్, టీజేఏ రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు, టీజేఏ వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రాజేందర్ నాథ్, టీజేఏ ప్రతినిధులు, ఖాసీం, ఖలీల్ అహ్మద్, గౌరీ, చింతల నీలకంఠంతో, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాప్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ రెడ్డి, టి. జె. ఏ నల్గొండ జిల్లా అధ్యక్షులు గంజి వాసుదేవ్, టి. జె. ఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు స్వామి, టి జే ఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సైదా మరియు రాష్ట్రంలోని జిల్లాలు, మండలాల నుండి టీజేఏ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. సమావేశంలో చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## అనారోగ్య మహిళకు వాసుపల్లి రూ.10 వేలు ఆర్థిక సాయం



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 06 : దక్షిణ నియోజకవర్గ ఆపద్బాంధవుడు, పేదల పెన్నిధి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్న ఓ పేద మహిళ ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.10 వేలు మందుల ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. 34 వ వార్డు శెట్టిబలిజ వీధికి చెందిన గండి బోయిన కనకరాజు భార్య అర్జునమ్మ (36) అపెండిసైటిస్ ఆపరేషన్ జరిగి మందులు కూడా కొనుక్కోలేని ఆర్థిక పరిస్థితి నెలకొంది. స్థానిక నేతల సాయంతో విషయం తెలుసుకున్న వాసుపల్లి కార్పొరేటర్ తోట పద్మావతి తదితర వైసిపి శ్రేణులతో కలిసి సోమవారం ఇంటికి వెళ్లి స్వయంగా పరామర్శించారు. ఆరోగ్యం మెరుగుపడాలని, అవసరమైన మందులు ఖర్చులకు సొంత నగదు అందజేసి వాసుపల్లి గణేష్ కుమార్ బాధితురాలికి భరోసా కల్పించారు. అంతేకాకుండా పిల్లలకు చదువుకయ్యె ఖర్చులు కూడా తానే చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బాధితురాలు వాసుపల్లి గణేష్ కుమార్ కి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ మహిళలను ఆదుకుంటామని అబద్ధాల హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి కానీ, స్థానిక నేతలకు కానీ స్థానిక సమస్యలు పట్టడం లేదని వాసుపల్లి గణేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ ఫలాలు నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేసిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. ఆ డబ్బులతో ఇంటిని నడుపుతూ జగనన్న అందించిన సంక్షేమ ఫలాలు చేదోడు వాదోడుగా ఉండేవన్నారు. కానీ కూటమి ప్రభుత్వంలో నేడు పూర్తి భిన్నంగా ఉందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వాన్ని అధికారంలో ఎందుకు తీసుకువచ్చామని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని, మళ్లీ జగనన్న రామరాజ్యం తోనే ప్రజలు సంతోషంగా ఉంటారని వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ లను తక్షణమే ప్రజలకు అవినీతి రహితంగా అందజేయాలని వాసుపల్లి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో 34వ వార్డ్ కార్పొరేటర్ తోట పద్మావతి, ఏర్నిమాంబ టెంపుల్ చైర్మన్ లండ రమణ, లింగం శ్రీను, 29 వార్డ్ అధ్యక్షులు పీతల వాసు,33 వ వార్డ్ అధ్యక్షులు ముత్తబత్తుల రమేష్, సౌత్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్, మాజీ డైరెక్టర్ సనపల రవీంద్ర, దూడ అప్పారావు,అనిల్, కడవల నాగమణి అంబటి అప్పలరాజు,వాసుపల్లి ధనరాజు,గోవింద్,బేవార్ మహేష్, చింతూకాయల వాసు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాసుపల్లికి 37వ వార్డు నేతల న్యూ ఇయర్ శుభాకాంక్షలు



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 06 : దక్షిణ నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నీ 37వ వార్డు వైసిపి నేతలు సోమవారం ఉదయం ఆశీలమెట్ట కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. న్యూ ఇయర్ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సత్కరించారు. దక్షిణ నియోజకవర్గానికి నిరంతర ప్రజా సేవకుడు వాసుపల్లి గణేష్ కుమార్ ఉండటం అదృష్టం అన్నారు. కార్యకర్తలను నేతలతో పాటు దక్షిణ నియోజకవర్గ ప్రజలను తన సొంత కుటుంబంలో భావించి కష్ట నష్టాలలో అండగా ఉండటం వాసుపల్లి నైజం అని 37 వార్డ్ వైసీపీ శ్రేణులు కొనియాడారు. నియోజకవర్గంలో వాసుపల్లి గణేష్ కుమార్ అధికారంలో లేని లోటు ప్రజలకు ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని, ప్రజలను మభ్యపెట్టి గెలిచిన నేతలు కనుమరుగవ్వడం శోచనీయమన్నారు. వాసుపల్లి ని కలిసిన వారిలో 37 వార్డ్ మాజీ డైరెక్టర్ రేవతి డేవిడ్ రాజ్, గనగల రామరాజు, ముత్యాల కమల్ మనోహర్, చొకకుల శ్రీనివాస్, రోజా రమణి, వడ్డది మహేష్,వడ్డది శేషగిరి, వడ్డది సోలామాన్, బోరస ప్రశాంత్, గడ్డి దిలీప్, పి రమేష్ , సరోజినీ, తోనాగి రాజు, ప్రమీల, చెన్న సుబ్రమణ్యం, చెన్న దినేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మార్గశిర మాసోత్సవములు 2024 విజయవంతముగా పూర్తి చేసిన సందర్భములో పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 06 : మార్గశిర మాసోత్సవములు 2024 విజయవంతముగా పూర్తి చేసిన సందర్భములో పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలు తెలియ జేయుటకు గాను ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నకు హాజరైన వారు కే. శోభారాణి, కార్యనిర్వాహనాధికారి, శ్రీ కే. తిరుమలేశ్వరరావు, సహాయ కార్యనిర్వాహనాధికారి, శ్రీ సి. హెచ్. వి. రమణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కే. ఎస్. ఎన్. మూర్తి ఏ. ఈ, కే. సూర్య రావు, ఏ. ఈ, కే తిరుపతి రావు, పర్యవేక్షకులు, ఎమ్. వి. రమణ, పద్మజా, తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లో కూడా మన సంస్కృతిని చాటి చెప్పడం గొప్ప విషయం

● మలేషియా సంక్రాంతి సంబరాల్లో గంటా



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 06 :సంస్కృతి, సంప్రదాయాలను ఇనుమడింపజేసేలా విదేశాల్లో కూడా మన పండుగలను జరుపుకోవడం ముదావహమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మలేషియాలో మా అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన సంక్రాంతి సంబరాల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మానవ సంబంధాలకు ప్రతీకగా నిలిచే పండుగల గొప్పతనాన్ని చాటుతున్నారని ప్రశంసించారు. 2019 లో ప్రారంభించి మలేషియాలోని తెలుగు వారందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చిన మా అసోసియేషన్ భవిష్యత్ లో మరిన్ని గొప్ప కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. మలేషియాలో తెలుగు వాళ్లందరూ కలిసి చేస్తున్న సంక్రాంతి సంబరాలకు తప్పకుండా హాజరవుతామని డాక్టర్ అమర్ కు చాలాకాలం క్రితం హామీ ఇచ్చామని, అయితే ఇదే సమయానికి విశాఖలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ టూర్ లు ఆ తర్వాత ఖరారయ్యాయని పేర్కొన్నారు. అయినప్పటికీ మలేషియాలోని తెలుగు వారిని నిరాశ పరచకూడదన్న కారణంతో సీఎంఓ కు సమాచారమిచ్చి సంక్రాంతి సంబరాల్లో భాగమయ్యానన్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని ప్రజలతో పాటు విదేశాల్లో ఉన్న వారు కూడా ఆశీర్వదించడం వల్లే ఎన్నికల్లో అత్యధిక సీట్లు, భారీ మెజారిటీలతో ఎన్నికై కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని వివరించారు. వైసీపీ పాలన పట్ల తీవ్ర వ్యతిరేకత.. అనుభజ్ఞుడైన చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో విదేశాల నుంచి కూడా వేలాది మంది వచ్చి ఓటింగ్ లో పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్రానికి తీవ్ర ఆర్థిక సమస్యలున్నప్పటికీ అభివృద్ధిని, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ దిశగా అడుగులు వేస్తున్నామని గంటా తెలిపారు. స్వచ్ఛంద కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగం కావాలని మలేషియాలో స్థిరపడిన ఆంధ్రులను ఆయన కోరారు. రాష్ట్రంలో ఉండే వారు కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. కార్యక్రమంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, మలేషియా మా అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ అమర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

## నీటి కష్టాలు తీరేది ఎప్పుడు



సి కె న్యూస్ బూర్గంపహడ్: బూర్గంపహడ్ గ్రామంలో మూడు వైపులా నీరు ఉన్న గ్రామంలో ప్రజలు నీటి కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఈ నీటి కష్టాలను తీరేది ఎప్పుడు అంటున్న గ్రామ ప్రజానీకం. ఎన్నోసార్లు గోదావరి వరదలను ఎదుర్కొన్న గ్రామ ప్రజలు ముంపు ప్రాంతంగా ప్రకటిస్తారా లేదా అని సంశయం లో ఉన్నారు. ఆంధ్ర ప్రాంతంలో ముంపు బాధితులకు ఆర్ అండ్ ఆర్ ప్రకటించారని మా గ్రామానికి కూడా ప్రకటిస్తారా లేదా అనే చర్చలు రోజు ప్రజలలో జరుగుతున్నాయి. దీనికి తోడు నీటి కష్టాలను తీర్చడానికి ఉన్న బోరింగ్లు పని చేయడం లేదు. వీటిని బాగు చేయడానికి పంచాయతీ వారిని అడగగా బోరింగ్ బాగుచేసే సిబ్బంది లేదు అన్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు బోరింగ్ లను బాగు చేసి ప్రజల నీటి కష్టాలను తీర్చాలని గ్రామప్రజలు కోరుకుంటున్నారు.

## విశాఖ సెంట్రల్ జైల్ ను సందర్శించిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

● జైల్లో ప్రస్తుత పరిస్థితి గురించి అధికారులను అడిగితెలుసుకున్న హోం మంత్రి

సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 06 : విశాఖ సెంట్రల్ జైల్లో గంజాయి సరఫారా ఆరోపణలు వచ్చాయి.పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నాం.గత ప్రభుత్వం తప్పిదాల వలనే విశాఖ సెంట్రల్ జైల్లో ఇలాంటి పరిస్థితి వచ్చింది.ఖైదీల రక్షణే ముఖ్యం.ఇటీవలే జైల్లో సెల్ ఫోన్లు బయటపడ్డాయి.సెల్ ఫోన్లు బయటపడిన చోట కూడా పరిశీలించాము.విచారణ అనంతరం కఠిన చర్యలు తీసుకుంటాం.ఫోన్ లో ఎవ్వరవ్వరు మాట్లాడారో వారి పై కూడా చర్యలు తీసుకుంటాం.జైల్ లో గంజాయి మొక్క కనిపించింది.విధులు సమర్థవంతంగా నిర్వహించకపోతే,సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం.ఎవ్వరిని ఉపేక్షించేది లేదు.విచారణ చేసిన తర్వాతే విశాఖ సెంట్రల్ జైల్ లో ఉద్యోగులను బదిలిలు చేసాం. ఎవ్వరిని సస్పెండ్ చేయలేదు. యూనిఫాం సర్విస్ లో ఉన్నవారు ధర్నాలో,బంద్ లో పాల్గొనకూడదు.

కొత్త సూపరింటెండెంట్ సెంట్రల్ జైల్ ను ప్రక్షాళన చేస్తున్నారు.టెక్నాలజీని కూడా ఉపయోగగించుకుంటాం.సెంట్సల్ లో జైల్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం.పదిరోజులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం.విశాఖ సె%శీ%ట్రల్ జైల్ నుండి కొంతమంది ఖైదీలను రాజమండ్రి జైల్ కు తరలిస్తున్నాం.గత ఐదు సంవత్సరాలు సెంట్రల్ జైల్ ను విజిట్ చేసిన దాఖలాలు లావు.టెక్నాలజీ నుండి ఎవ్వరు తప్పించుకోలేరు.

పది,పదిహేను రోజుల్లో సెల్ ఫోన్ వ్యవహారంలో విచారణ రిఫోర్ట్ వస్తుంది.

జైల్లో సిబ్బందిని పెంచుతాం.



# ప్రభుత్వానికి నష్టం కలిగిస్తే నా పిల్లలనైనా ఉపేక్షించను హెూం మంత్రి అనిత

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 06 :** ప్రభుత్వానికి, తెదేపా ప్రతిష్ఠకు నష్టం జరుగుతుందని భావిస్తే నా పిల్లలనైనా పక్కన పెడతా’ అని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఇటీవల తన పీఏను తొలగించడంపై మాట్లాడుతూ.. జగదీష్ అనే వ్యక్తి నా ప్రైవేటు పీఏ. నా సొంత డబ్బుతో జీతం ఇచ్చా. అతడిపై ఆరోపణలొచ్చాయి. అతన్ని హెచ్చరించా. అయినా ఫిర్యాదులు ఆగకపోవడంతో పది రోజుల క్రితమే ఉద్యోగం నుంచి తొలగించా..’ అని వివరించారు. విశాఖ కేంద్ర కారాగారంలోని పెన్నా బ్లాక్ సమీపంలో సెల్‌ఫోన్లు దొరకడం, ఖైదీలకు జైలు సిబ్బంది గంజాయి సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు రావడంతో ఆదివారం మంత్రి ఆకస్మికంగా జైలు పరిశీలనకు వచ్చారు.



## కాంగ్రెస్ పార్టీ మోసానికి వ్యతిరేకంగా రైతాంగానికి సంఘీభావంగా నిరసన కార్యక్రమం బి ఆర్ఎస్ పార్టీ, లాల్ మహమ్మద్





**సీకే న్యూస్ జనవరి 6 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:** స్థానిక ధర్మసాగర్ అమరవీరుల స్తూపం వద్ద బి ఆర్ఎస్ పార్టీ ధర్మసాగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి లాల్ పాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హాజరైనారు. రాజయ్య రైతులనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అని తెలంగాణ ప్రజలను మోసం చేసి గెలిచింది. అధికారం చేతబట్టి, నిరుద్యోగులను ,విద్యను, ఉపాధిని మరచి రాష్ట్రాన్ని నిప్పుల కుంపటిగా తయారు చేస్తు, మన స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలోని ఏ ఒక్క రైతుకు రైతు రుణమాఫీ కాలేదని రైతులందరూ తల నోరు కొట్టుకుంటూ ఏడుస్తున్నారు .ఈ రైతుల గోసా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి తగులుతుంది ఎమ్మెల్యే కడియం ఇటు అటు ఊరి ఊరికి ఏదేదో చేస్తాను అని చెప్పడమే తప్ప ఏ ఒక్క పనిలో చిత్తశుద్ధి లేదు మీ గ్రామంలోనికి శ్రీహరివస్తే వాడ వాడలు తిరగకుండా చేయాలి, రైతులందరూ మీ నిద్రలోనుండి మేల్కోవాలి అని బి ఆర్ ఎస్ పార్టీ నిరసన తెలుపుతూ కార్యకర్తలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొడ్డు శోభ సోమయ్య, కర్ర సోమిరెడ్డి, బొడ్డు ప్రతాప్, బొడ్డు భాస్కర్, బొడ్డు రమణాకర్ ,మాచర్ల సుదర్శన్ బేరే మధు, జోగు శేఖర్, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) జనవరి 6** చౌటుప్పల్ మండలం ధర్మాజీ గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన నాయకులు పిసాటి బాల్ రెడ్డి, ఊదరి జంగయ్య, ఊదరి సోమయ్య, గుడ్డేటి యాదయ్య లు సోమవారం గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ నాయకులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ కొంతం రామకృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, చెన్నోజు విజయ చారి, ఊదరి స్వామి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, యూత్ అధ్యక్షులు డాకోజీ సతీష్, వంగూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ధర్మసమాజ్ పార్టీ యువ నాయకులు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)జనవరి 6** చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన ధర్మ సమాజ్ పార్టీ యువ నాయకులు దాసరి శ్రీకాంత్, ఊదరి ప్రవీణ్, దాసరి రాఘవేంద్ర, దాసరి శివాజీ లు సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి దాసరి గణేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మోజి గూడెం గ్రామంలో బిఆర్ఎస్, డీఎస్పీ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జనవరి 6:** చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్, డిఎస్పి పార్టీలకు చెందిన నాయకులు సోమవారం గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి గ్రామ కాంగ్రెస్ నాయకులు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు బిఆర్ఎస్ నుండి బోనకుర్తి రాజు, బద్రి రమేష్ శ్రీలత దంపతులు, లింగాల వరదరాజు, ధర్మసమాజ్ పార్టీ నుండి దాసరి శ్రీకాంత్ ఊదరి ప్రవీణ్ దాసరి రాఘవేంద్ర దాసరి శివాజీ లు చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొంతం భాస్కర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య,మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ కొంతం రామకృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, ఊదరి లింగయ్య, చెన్నోజు విజయ చారి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాకోజీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎటపాక నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన ఎటపాక వైఎస్ఆర్సిపి నాయకులు.

**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 06,** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం, నూతన ఎస్సైని ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నాయకులు సోమవారం పుష్పగుచ్ఛం ఇచ్చి, సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ నాయకులు మాట్లాడుతూ ఎటపాక మండలంలో ఉన్నటువంటి లా అండ్ ఆర్డర్ కాపాడుతూ, ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అమలుపరిచే దిశగా ముందుకు సాగాలని విన్నవించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ అప్పలరాజు మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రజా సమస్యల పట్ల, స్పందిస్తూ ఆ యొక్క సమస్యలను తీర్చే దిశగ ముందుకు సాగుతూ ఫ్రెండ్లీ పోలీసు లా ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి, కురినాల వెంకటేశ్వర్లు,( బుజ్జి) గుండాల ఉప సర్పంచ్, తోట శశి కుమార్, మండల యువజన నాయకులు, ముత్తిపోయిన రాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అక్బర్ పేట భూంపల్లి మండల స్థాయి విద్య-సాంస్కృతిక సంబరాలలో పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి








**(సీ కే న్యూస్) చేగుంట :** అక్బర్ పేట భూంపల్లి మండలంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఫంక్షన్ హాల్ (నగరం) లో నిర్వహిస్తున్న మండల స్థాయి విద్య-సాంస్కృతిక సంబరాలలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కార్యకలాపాలలో కూడా పాల్గొని మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. విద్యార్థులు క్రీడలు, సంగీతం మొదలైన రంగాలలో మంచి ప్రావీణ్యాన్ని సంపాదించాలని తెలిపారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు. పోతారెడ్డి పేట గ్రామంలో ఇటీవల సిఎస్ఆర్ ఫండింగ్ ద్వారా 15 లక్షల రూపాయలతో కంప్యూటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. క్రీడా రంగానికి సంబంధించిన స్పోర్ట్స్ కిట్స్ ను చెరుకు ముత్తం రెడ్డి కిసాన్ సేవా సమితి నుండి అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీలు మంద చంద్రసాగర్, అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, పాతూరి శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, జిల్లా కార్యదర్శి ఏలూరు కమలాకర్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, పేడూరి దయాకర్ రెడ్డి, బాల్తే వెంకటేశం, కడవెరుగు రమేష్, భూంపల్లి భీమ్ రావు, పుదోజి ప్రభాకర్ చారి, ఉత్తమ్ నరేష్, తొగుట ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, తొగుట మండల అధ్యక్షులు అక్కం స్వామి, భాస్కర్, మిద్దేల స్వామి, పంచమి గణేష్, వివిధ గ్రామాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుడివాడ అమర్నాథ్ మాజీ మంత్రి ప్రధాని నరేంద్ర మోడీ శంకు స్థాపన చేసే ప్రాజెక్టులన్ని వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో వచ్చినవి

- వైఎస్ జగన్ పాలనలో వచ్చిన ప్రాజెక్టులు తమ పాలనలో వచ్చినట్లు టిడిపి నేతలు చెప్పుకుంటున్నారు
- వైఎస్ జగన్ మీద మాటలాడి లోకేష్ అభాసు పాలయ్యారు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 06 :** ఏ శాఖ మీద అవగాహన లేకుండా సకల శాఖల మంత్రి గా లోకేష్ తయారయ్యారు. 15 ఏళ్లు సీఎంగా ఉండి ఉత్తరాంధ్ర కు చంద్రబాబు ఏమి చేశారో చెపితే బాగుండేది.ఉత్తరాంధ్ర అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం శ్రీకుకుళం జిల్లాలో కిడ్నీ రిసెర్చ్ సెంటర్, ములపేట పోర్ట్ నిర్మాణం లోకేష్ కు కనిపించలేదా..
మెడికల్ కాలేజీలు, భోగాపురం ఎయిర్పోర్ట్ ఎవరి హయాంలో నిర్మాణ పనులు జరిగాయి.ఇన్ఫోసిస్ ఐటి ఎవరి హయాంలో వచ్చింది.మేము తెచ్చిన టీసీఎస్ మీరు తెచ్చినట్లుగా చెప్పుకుంటున్నారు.విశాఖలో ఐటి రావడానికి కారణం వైఎస్ కుటుంబం.
రుషికొండ పై అద్భుతమైన భవనం వైఎస్ జగన్ కట్టారు..ఆ భవనాన్ని ప్రధాని, రాష్ట్రపతి అవసరాల కోసం వాడచ్చు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని ప్రధానితో లోకేష్ చెప్పించగలరా.స్టీల్ ప్లాంట్ కార్మికుల తరుపున అడుగుతున్నాము స్టీల్ ప్లాంట్ పైవేటికరణ జరగదని చెప్పాలి.ఈ ఏడు నెలల కాలంలో కూటమి ప్రభుత్వం ఏమి చేసింది.వరదలు విపత్తులకు జగన్ మోహన్ రెడ్డినే కారణం అంటున్నారు. గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు నేను మంత్రిగా ఉన్న సమయంలో ఒప్పదం జరిగింది.
1300 ఎకరాలను వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం మంజూరు చేసింది.ప్రాజెక్టు కు అన్ని అనుమతులు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ఇచ్చింది. 17 రాష్ట్రాలు పోటీ పడితే దక్షిణ భారత దేశం నుంచి బల్క్ డ్రగ్ పార్క్ సాధించాము.రైల్వే జోన్ కు 52 ఎకరాల భూములు జనవరి నెలలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం రైల్వే జోన్ కు ఇచ్చింది.టిడిపి హయాంలో బకాయిలు పెట్టిన 50 వేల కోట్లు వైఎస్ జగన్ చెల్లించారు.అప్పు తెచ్చిన లక్ష 20 వేల కోట్లు ఏమి చేశారు.పుట్టని బిడ్డకు పేరు ఎలా పెడతారు అంటున్న లోకేష్, వైఎస్ఆర్సీపీ హయాంలో వచ్చిన ప్రాజెక్టులు తమవి అని ఎలా చెప్పుకుంటారు .వాలాంటీర్స్ కు 10 వేల రూపాయలు ఇస్తామని ఎలా మేనిఫెస్టో పెట్టారు..గంజాయి రవాణా చేసే ఖైదీలు ఉండాల్సిన సెంటర్ జైల్లో గంజాయి మొక్కలు పెంచుతున్నారు..హెూం మంత్రి ముందు తన పేషీలో ఉన్న గంజాయి మొక్కను తొలగించారా లేదా..
రోజుకొక మంత్రి అవినీతి బాగోతం బయటపడుతుంది.

## జి.సి.సి హమాలీ కార్మికులకు సంఘీభావం తెలిపిన భద్రాద్రి రేషన్ డీలర్స్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06,** భద్రాచలం మండలంలో ఉన్నటువంటి జి.సి సి లో పని చేస్తున్నటువంటి హమాలీ కార్మికులు గత కొద్దిరోజుల నుంచి వారికి ప్రభుత్వం నుంచి రావాల్సి నటువంటి బకాయిలు. ప్రభుత్వం ఏర్పడిన తరవాత ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి అంటూ జి సి సి కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు వారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఊకె శేఖర్ సూచనల మేరకు డివిజన్ అధ్యక్షుడు సందీప్ ఆధ్వర్యంలో భద్రాచలం జిసిసి కార్మికులు చేస్తున్నటువంటి సమ్మెలో ఉన్నటువంటి కార్మికులకు పూలదండలు వేసి సంఘీభావం తెలిపి వారు కోరుతున్నటువంటి డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని పరిష్కరించని ఎడాల ప్రజలకు అందవలసిన రేషన్ బియ్యం సరఫరా . గవర్నమెంట్ పాఠశాలలకు ముడి సరుకులు సరఫరా నిలిచిపోవడం వలన అటు పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు, పేద ప్రజలకు అందవలసిన రేషన్ బియ్యం సకాలంలో అందక వాళ్ళందరూ ఇబ్బందులకు గురవుతారు .కావున దీనిని ప్రభుత్వం గుర్తించి వారికి ఇచ్చినటువంటి హామీలు. వారికి రావాల్సి నటువంటి పాత బకాయిలు వెంటనే చెల్లించాల్సిందిగా ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ ప్రెసిడెంట్ సందీప్ మండల అధ్యక్షురాలు ఇరప చిన్నక్క, జిల్లా ఉప కార్యదర్శి సాయి కౌశిక్, అజ్మీర రవి, లక్ష్మణరావు, సాయి, కృష్ణ, తదితర రేషన్ డీలర్లు సంతాపం తెలిపారు.

## సుందరయ్యకు నివాళులర్పించిన బహుజన, సేవా సమితి అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ..




**తల్లాడ జనవరి 6 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి సుందరయ్యకు బహుజన సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ నివాళులు అర్పించారు. సోమవారం ఆయన దశదినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలోనాయకులు పగడాల లచ్చిరెడ్డి, సేవా సమితి సభ్యులు బోనసి శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు గొడ్ల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం.

- వలిగొండ మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి నివాసంలో.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 6.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని, మండలంమాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి. స్వగ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా ఒగ్గు వారిచే ఘనంగా నిర్వహించినారు,

ఈ కళ్యాణోత్సవంలో మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,జిల్లా నాయకులు, పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు,ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు శరత్ పవన్ రెడ్డి నిఖిత నివేద రెడ్డి మరియు మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య మార్కెట్ చైర్మన్ భీమ్లా నాయక్.నాయకులు పలుసం సతీష్ గౌడ్, సోలిపురం సంజీవరెడ్డి,రామిరెడ్డి ఆరోగ్యం, బత్తిని లింగయ్య, పులిపలుపుల రాములు గౌడ్, గరిసె రవి తుమ్మల శ్రీనివాస్,తుమ్మల సంతోష్ కాట బాలరాజు బుర్ర నరసింహ, పాల్గొన్నారు.

## యువత క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడువ్యసనాలు దూరం.

రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06, యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలనీ, తద్వారా చెడువ్యసనాలకు దూరం కావాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

సోమవారం పాత పాల్వంచలో సాయినగర్ కాలనీ యూత్‌లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకులోనై, తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారనీ, వారు క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడు వ్యసనాలు దూరం అవుతాయని అన్నారు. క్రీడలు యువతకు ఎంతో స్ఫూర్తినిస్తాయనీ, ఆరోగ్యవంతమైన క్రీడలు నేటి యువతకు ఎంతో అవసరం అని కొత్వాల అన్నారు.

కొత్వాలను సన్మానించిన టోర్నీ నిర్వాహకులు క్రికెట్ పోటీలు ప్రారంభించడానికి పాత పాల్వంచ సాయినగర్ వచ్చిన కొత్వాల కు మహిళలు, క్రీడా కారులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. టోర్నీ నిర్వాహకులు కొత్వాల ను శాలువా, బొకేలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సాయి నగర్ యూత్, టోర్నీ నిర్వాహకులు గంగపురి శశి, కాకాటి సంపత్, కంచర్ల ప్రవీణ్, కంచర్ల అనిల్, గంగపురి సతీష్, చర్ల నాగరాజు, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతివర్ధన్, జగన్నాధం అజిత్, కందగట్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిసిసి హమాలీల సమ్మె



సీకే న్యూస్ ప్రతినిధి (దమ్మపేట )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట గిరిజన సహకార సమితి( జిసిసి) లో పనిచేస్తున్న హమాలీల సమ్మె సోమవారం నాటికి ఆరో రోజుకు చేరుకుంది ఎగుమతి దిగుమతి కూలీరెట్ల ను పెంచాలని మహిళా స్వీపర్లకు జీతం 1000 రూపాయలు అదనంగా పెంచాలని యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జీలు పెంచాలని అనే డిమాండ్లతో జిసిసి కార్యాలయం ఎదుట హమాలీలు సమ్మె చేస్తున్నారు ఈ సమ్మె వల్ల రేషన్ దుకాణాలు మూతపడ్డాయి ఈ సమ్మెలో కార్మిక సంఘ నాయకులు

భోగి సత్యం, భోగి నరసింహారావు ,భోగి మణికంఠ, కే శీను, కే రాజు, ప్రసాదు చెన్నారావు, స్వామి, వెంకటేశ్వరరావు, రాజు ,వీర్రాజు, సుబ్రహ్మణ్యం, రమేష్ ,పోలయ్య ,రామారావు, మారేష్ తదితర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత ఒక నినాదం కాదు..ఒక జీవన విధానం..

- వన్ టౌన్ ఎస్ఐ విజయ.
- 18 సంవత్సరాలు నిండని మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసు.
- కొత్తగూడెం 01 టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా వారోత్సవాలు.
- మద్యం సేవించి వాహనాలు నడుప వద్దు.
- ప్రతి ఒక్కరు సీటుబెల్టు తప్పనిసరిగా ధరించాలి.
- అతివేగం ఎంతో ప్రమాదకరం. వన్ టౌన్ ఎస్ఐ విజయ.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 06, 36 వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ ప్రాంగణంలో విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ మాట్లాడుతూ రోడ్డు భద్రత ఒక నినాధం కాదని ఒక జీవన విధానం అని అన్నారు.. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా విద్యార్థులు నడప రాదని డ్రైవర్లు విధినిర్వహణలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలను నడపొద్దని విధిగా సీటుబెల్టు ధరించాలని సూచించారు.. 18 సంవత్సరాలు లోబడిన మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని వాహనాలు నడిపేటప్పుడు అతి జాగ్రత్తగా ఉండాలని వాహనం యొక్క పూర్తి కండిషన్ చెక్ చేసుకున్న తర్వాతనే నడపాలని ఏమాత్రం సమస్య ఉందని అనిపించినా వెంటనే పరిష్కరించుకున్న తర్వాతనే వాహనాన్ని నడపాలని అన్నారు..మైనర్లకు ఎట్టిపరిస్థితుల్లో వాహనాలను నడపడానికి ఇవ్వవద్దని సూచించారు. అనునిత్యం రోడ్లపైకి లక్షల్లో వాహనాలు వస్తుంటాయని ఏమాత్రం అప్రమత్తంగా ఉన్నా ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుందని అన్నారు.మనం ప్రతీరోజూ ఎక్కడో ఒకచోట ప్రమాదాలను చూస్తూనే ఉన్నామని ఆ ప్రమాధాల కారణంగా ఎంతోమంది విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని కావున ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు..అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపడం పెద్ద నేరమని తప్పకుండా లైసెన్సు పొందిన తర్వాతనే వాహనాలను నడపాలని సూచించారు..వాహన ఓనర్లు కూడా డ్రైవర్లను నియమించు కునే ముందు లైసెన్సులను పరిశీలించిన తర్వాతనే నియమించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ విజయ ఏఎస్ఐ రాజు కానిస్టేబులు మిషన్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి,రైతు భరోసా పై అన్ని అబద్ధాలే మాట్లాడుతున్నారు.

- టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 6.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో. రాస్తారోక ధర్నా నిర్వహించినారు, మీడియాతో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వము,రైతు భరోసా పై అన్ని అబద్ధాలే మాట్లాడుతుందని, గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను నిలదీయాలని, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్ణయం మేరకు ధర్నా నిర్వహించినామని, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో రైతులకు రైతు భరోసా15000 రూపాయలు ఇస్తా అని మాట ఇచ్చి ఓట్లు దండుకొని గెలిచిన తర్వాత ఇప్పుడు మాట తప్పి 12000 రూపాయలు రైతు భరోసా ఇస్తా అనడం చాలా విడ్డూరంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వంగాల వెంకన్న గౌడ్,మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్, దేగల పాండు, మండల నాయకులు మమతా నరేందర్ రెడ్డి, మద్దెల మంజుల నాగరాజు. కొమిరెల్లి సంజీవరెడ్డి, సురకంటి వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షులు అప్రోచ్, కొమురెల్లి బాలకృష్ణారెడ్డి, రమేష్ బొడిగెలింగస్వామి,గంగదారి ఆశయ్య, రామ్ చందర్ టిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ లీడర్లు, రేవంత్ రెడ్డి చేసే అభివృద్ధి పనులను చూసి, ఓర్వలేక పోతున్నారు.

- మేనిఫెస్టో ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయి.
- మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 6.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ. టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కొందరు కాంగ్రెస్ ఎదుగుదలను ఓర్వలేక. రోడ్లమీదకి వచ్చి రాస్తారోక, ధర్నాలు, నిర్వహిస్తున్నారని ఒక సంవత్సరం పదవి లేక ఉండలేకపోతున్నా టిఆర్ఎస్ లీడర్లు, పది సంవత్సరాలు పరిపాలనలో తెలంగాణ ప్రజలను పట్టించుకోలేని టిఆర్ఎస్ ప్రభుత్వము. కాంగ్రెస్ పార్టీ పైన ఏదో ఒక విషయం పైన బురదజల్లే ప్రయత్నం చేస్తుందని,

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ఇచ్చిన 6 గ్యారంటీలు పూర్తిగా అమలు చేస్తుందని, అవకాశం ఉంటే టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులకు తోడ్పాటు ఉండాలని. లేనిపోని అబద్దాలతో తెలంగాణ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని మీడియా ద్వారా హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య, కుంభం విద్యాసాగర్ రెడ్డి ,గరిసెరావి, చెరుకు శివయ్య గౌడ్, ఆర్ శంకరయ్య, బత్తిని పాండు, కొందూరు ఆంజనేయులు గౌడ్ ,పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలన-సామాజిక బాధ్యత.

కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 06, ప్రజలకు పని కల్పన, పోషకాహార భద్రత, అందరికీ ఉచిత విద్య అమలు ద్వారా మాత్రమే సమాజం ఆరోగ్యంగ పేదరికానికి దూరంగ జీవించ గలుగుతారాని కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అన్నారు. సోమవారం శ్రీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నాయకులగూడెం గ్రామం, సుజాతనగర్ మండలంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. పేద పిల్లలకు ఉచిత విద్యను అందించడంతో భవిష్యత్తులో వారికి ఆర్థిక ఆధాయం పెరగడం, పేదరికం, నిరుద్యోగం ను తగ్గించవచ్చని తెలిపారు. ఆర్థిక అసమానత్వంను తగ్గించడం, బడుగు బలహీన వర్గాల సుస్థిరాభివృద్ధికి కృషి చేయడం కొరకు ప్రభుత్వాలు పాటు పడాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెండు రాజమల్లు, నరేంద్రబాబు, దేవేంద్ర, అంకుష్ పాషా, సుజాతనగర్ ఏఎస్ఐ, లెక్చరర్ వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా పర్సనల్ డిపార్ట్ మెంట్ సమీక్ష సమావేశం నిబద్ధతతో విధులు నిర్వహించాలి.

- డిజిఎం (పర్సనల్) ఎస్. రమేష్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06,జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరం నందు శుక్రవారం డీజీఎం పర్సనల్ ఎస్. రమేష్ అద్యక్షతన ఏరియా పర్సనల్ డిపార్ట్ మెంట్ లకు సంబందించిన సంక్షేమ అధికారులు, పి.ఓ. ఏ లు మరియు ఆయా డిపార్ట్మెంట్ల మినిస్ట్రియల్ స్టాఫ్ తో సమీక్షా సమావేశం నిర్వహించబడినది.

ఈ సందర్భంగా డీజీఎం పర్సనల్ ఎస్. రమేష్ ముందుగా 2020, 2021,2022,2023 %ు% 2024 సం ఎం లలో గైర్ హాజరు అయిన కార్మికుల చార్జిషీట్ ఎంక్వైరీ ప్రక్రియ సమీక్షించారు. అనంతరం ఇతర కారణాల వల్ల చార్జిషీట్ పొందిన ఉద్యోగుల ఎంక్వైరీ స్టేటుస్ ను సంబందిత సిబ్బందిని అడిగి తెలుసుకున్న అనంతరం మాట్లాడుతూ... సంక్షేమ విభాగం విధులు ఎంతో బాధ్యతాయుతమైనవి. ముఖ్యంగా.. 31.12.2024 వరకు పికేఓసి, కేపియూజి, ఎంఎన్జిఓసిపి, కేసిహెచ్పి, ఏరియా వర్క్ షాప్, ఏరియా హాస్పిటల్ మరియు ఇతర విభాగాలకు సంబందించిన కారుణ్య నియామకాల మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి సకాలంలో క్లెయిమ్స్ పూర్తి చేయాలని సూచించారు.

ఉద్యోగుల పదవి విరమణ బెనెఫిట్స్, సి.ఎం.పి.ఎఫ్, పెన్షన్, గ్రాట్యుటీ, అదే విధంగా హెచ్.బి. ఏల్.ఐ. ఆర్.ఎస్/ సిపి ఆర్ఎం ఎస్ క్లైమ్స్ కొరకు సంబంధిత ఉద్యోగుల నుంచి తగిన డాక్యుమెంట్స్ తీసుకొని వాటిని సకాలములో క్లియర్ చేయాలి.

కోర్ట్ కేసుల పురోగతి వివరాలు వెబ్సైట్ లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు.

సింగరేణి ఉద్యోగుల మరియు కాంట్రాక్ట్ ఉద్యోగుల కార్పొరేట్ సాలరీ అకౌంట్ ఓపెనింగ్ వివరాలు ఎప్పటికప్పు అడిగి తెలుసుకోవాలన్నారు.

ప్రతి నెల 5వ తేదీ లోపు గైర్హాజరు ఉద్యోగులకు ఉద్యోగం విలువ తెలిసి వచ్చేల కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పించాలి.

క్వార్టర్స్ నియామకం, పీనల్ రెంట్, హెచ్ఎస్ఏ, క్వార్టర్స్ ఎప్పటికప్పుడు డిజిటలైజేషన్ చేయాలని సూచనలిస్తూ అర్హత గల పెన్షన్ హోల్డర్స్ యొక్క రీవైజిడ్ పిపిఓ ఇష్యూ చేయడానికి సంబందిత పత్రాల సేకరణ వివరాలను తెలుసుకున్నారు.

క్యాడర్ స్కీమ్ ప్రోమోషన్స్ స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు.

సిఎంపిఎఫ్ పోర్టల్ మరియు ఉద్యోగ పర్సనల్ వివరములతో కూడిన ఎంప్లాయీ పర్సనల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ పోర్టల్ వినియోగించుటకు ఉద్యోగులలో అవగాహన పెంపోదించాలని సూచించారు.

మాజీ ఉద్యోగులు సిపిఆర్ఎంఎస్ మరియు పెన్షన్ రినివల్ కొరకు మీసేవ సెంటర్ లో రినివల్ చేసుకోవాలని తెలియజేశారు.

విఐపి/ వివిఐపి ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబందిత వెబ్ సైట్ లో వెంటనే అప్ లోడ్ చేయాలని సూచించారు.

పర్సనల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్, సీనియర్ పర్సనల్ అధికారులు సంక్షేమ అధికారులు, మినిస్టియల్ సిబ్బంది మరింత నిబద్ధత తో పని చేస్తూ పారదర్శకంగా తమ వంతు సేవలు అందించాలి అని తెలియజేశారు.

ఈ సమావేశంలో... డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ , డివై. పిఎం అవినాష్ , సీనియర్ పీఓలు సింగు శ్రీనివాస్ , వి రామేశ్వర రావు, ఓంకార్ బాపు, డి. నరేశ్ , మేనేజ్మెంట్ ట్రైనీ( పర్సనల్) సాయి శ్వత, ఎస్ చంద్రకిరణ్, అరుణ్ తేజ, వంశీ కృష్ణ మరియు డిప్యూటీ సూపరింటెండెంట్ పి. లక్ష్మణ్ రావు, మధు, రాంచందర్, ఎం. నరసింహ రావు, ఓసి- 4 పిఏ ఎండి షాబుద్దీన్, అన్నీ విభాగాల మినిస్ట్రియల్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు 07వ తేదీ నాటికి పూర్తి కావాలి.



● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06.** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పరుచుకొని జరుగుతున్న ఏర్పాట్లు 07వ తేదీ నాటికి పూర్తి కావాలని భక్తులు ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.
సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని చాంబర్లో ముక్కోటి ఏర్పాట్లపై జరుగుతున్న పనుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి వి ఐ పి లకు వీ ఐ పీ లకు వేరు వేరుగా భారీ కేడ్లతో పాటు పాటు వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని. భక్తులు ఇబ్బందులు పడకుండా శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తులు పడవేసే వ్యర్థ పదార్థాలు ఎక్కడపడితే అక్కడే పడి వేయకుండా డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది భద్రాచలం పట్టణం మొత్తం శుభ్రంగా ఉండేలా చూడాలని, ఘాటు లో మరియు సారపాక నుండి భద్రాచలం పార్కింగ్ ప్రదేశాల వరకు విద్యుత్ కాంతుల తో వెదజల్లాలని, దేవస్థానము లో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు తొక్కిసలాట జరగకుండా పోలీసు దేవస్థానం సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా చూడాలని, మంచినీటి సౌకర్యం కొరకు 20 ప్రదేశాలలో ఏర్పాటులు చేయాలని, నాలుగు వాటర్ ట్యాంకర్లు ఎప్పటికప్పుడు గస్తీ తిరుగుతూ ఉండాలని, అధికారులు, పోలీస్ సిబ్బంది వారి బంధువులకు ఫ్యామిలీలకు స్వామివారి దర్శనానికి ప్రాముఖ్యత ఇవ్వకుండా భక్తులకు మాత్రమే దర్శనం చేసుకునేలా చూడాలని, ప్రస్తుతం నిర్మిస్తున్న 138 టాయిలెట్లతో పాటు మొబైల్ టాయిలెట్లు ఎక్స్ట్రా తెప్పించాలని, 8, 9,10, తేదీలలో మెయిన్ ఫెస్టివల్ గా పరిగణిస్తున్నందున ఏడో తేదీ నాటికి అన్ని పనులు పూర్తి కావాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా భక్తులు అస్వస్థతకు గురి అయితే వెంటనే వైద్య చికిత్సలు అందేలా ప్రత్యేక వైద్య కేంద్రాలతో పాటు అంబులెన్స్ కూడా అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. 9, 10 తేదీలలో మద్యం మాంసం దుకాణాలు పూర్తిగా బంద్ చేయించాలని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రోడ్లకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా రివర్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహిస్తున్నందున దానిలో భాగంగా ఐటీడీఏ ద్వారా ఏర్పాట్లు చేసే కల్చరల్ ప్రోగ్రామ్స్ తెప్పోత్సవానికి ముందు ఆ తర్వాత నిర్వహించేలా చూడాలని, దాంతోపాటు ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన కళాఖండాలు, గిరిజన వంటకాలు, కరక్కాయ పొడి తో టీ తయారు చేయడం, ఔషధ గుణాలకు సంబంధించిన ఆహార పదార్థాల అమ్మకాల కొరకు ఏర్పాటు చేసిన స్టాల్స్ పర్యాటకులు సందర్శించి కొనుగోలు చేసేలా చూడాలని, దీని ద్వారా గిరిజనుల కు ఉపాధి దొరికే అవకాశం ఉందని అన్నారు. భక్తుల కొరకు ఏర్పాట్లు చేస్తున్న తాత్కాలిక విడిది వీడిది గృహాలలో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, వచ్చే భక్తులు ఈ గృహాలలో బస చేసి కిన్నెరసాని, బొజ్జిగుప్ప, బెండలపాడు, ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం సందర్శించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

అనంతరం ఉత్తర ద్వార దర్శనం జరుగు ప్రదేశాలు, మిథిలా స్టేడియం లోని స్వామివారి పూజా కార్యక్రమా లు, తెప్పోత్సవం జరుగు ప్రదేశాలు, పార్కింగ్ ప్రదేశాలు, తాత్కాలిక విడిది గృహాలు, సెల్ఫీ పాయింట్ తదితర ప్రదేశాలను పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజ్, డి ఆర్ డి ఓ విద్యా చందన, దేవస్థానం ఈవో రమాదేవి, ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వర్లు, ఏఈ వెంకటేశ్వర్ మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంపూర్ లోని ప్రగతి వనం పార్క్ ను సందర్శించిన ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06,**రుద్రంపూర్ లోని ప్రగతి వనం పార్క్ మరియు చెరువును, బతుకమ్మను నిమజ్జనం చేయు ఘాట్ ను అలాగే నూతనంగా నిర్మించిన ట్యాంకు బండ్ ను అలాగే ఆర్చ్ నిర్మాణం కొరకు స్థలమును అలాగే పార్కును సందర్శించడానికి వచ్చిన వీక్షకుల వాహనాల ను పార్కింగ్ చేయు స్థలాలను పెంచాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. అలాగే చెరువులో బోటింగ్ కు కావలసిన పనులను పూర్తి చేయాలని ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణకి ఆదేశించారు.

ప్రగతి వనం పార్క్ ను ఇంకా నూతనంగా ఆధునికరించాలని అందుకు అవసరమైన వసతులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఎస్ ఓ టు జిఎం జీవి కోటిరెడ్డి మరియు ఏజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఇంచార్జ్ ఏరియా వర్క్ షాప్ టి. శ్రీకాంత్, డిజిఎం (పర్సనల్ ) బి. శివ కేశవరావు, జీకేఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, డిజిఎం (ఫారెస్ట్) హరి నారాయణ, జీకే ఓ సి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ మధుకర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీ శ్రీనివాసరావు, డివై.ఎస్.ఈ (సివిల్) అచ్యుత రామయ్య ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ జెండా ఊపి ప్రారంభించిన దుబ్బాక ఎమ్మెల్యే



**(సీ కే న్యూస్) చేగుంట :**మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో సోమవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో 108 అంబులెన్స్ పచ్చ జెండా ఊపి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తన చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వైద్యులు ప్రజలకు సేవలు అందించడానికి అందుబాటులో ఉండాలన్నారు ఆస్పత్రి రికార్డులను పరిశీలించారు ఆస్పత్రి చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు 44 జాతీయ రహదారిపై ఆస్పత్రి ఉన్నందున పలు గ్రామాల నుంచి రోగులు వస్తుంటారని ప్రమాదాలు జరిగి క్షేత్రగాత్రులు వస్తున్నందున వారందరికీ వైద్య సేవలు అందించాలని సూచించారు ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉన్నదని డాక్టర్ రవికుమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్. ఎమ్మార్వో కరీ. మాజీ ఎంపీపీ సబిత. మాజీ జెడ్పిటిసి బాణాపురం కృష్ణారెడ్డి. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లు బాబు. ఆకుల మల్లేశం గౌడ్. విష్ణువర్ధన్ రెడ్డి.భూపతి రాజు. ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సుందరయ్యకు నివాళులర్పించిన తుమ్మలపల్లి రమేష్..

**తల్లాడ జనవరి 6 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య ఇటీవల మృతి చెందారు. సోమవారం ఆయన దశదిన కర్మ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో యల్లంకి



వెంకటేశ్వరరావు, చెన్నయ్య, తాళ్లూరి వెంకటయ్య, గోడ్ల వెంకటయ్య, వెంకటరత్నం తదితరులు ఉన్నారు.

## సుందరయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ నేత రాయల రాము..



**తల్లాడ జనవరి 6 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
ఇటీవల మృతిచెందిన అన్నారు గూడెం గ్రామపంచాయతీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండలం నాయకులు రాయల రాము ఆర్థిక సాయం అందించారు. సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు నివాళులు అర్పించారు. విజయ్ ను పరామర్శించి తన సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో దగ్గుల శ్రీనివాసరెడ్డి, తొండపు వెంకటకృష్ణ, గోవిందు సురేష్, రావుల గోపి గౌడ్, అన్నారుగూడెం గ్రామస్తులు ఉన్నారు.


## కార్మికుడు సుందరయ్యకు నివాళులర్పించిన కె.వి, శీలం కోటారెడ్డి, పొన్నం కృష్ణయ్య..

**తల్లాడ జనవరి 6 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** : అన్నారుగూడెం పంచాయతీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్యకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమ్మినేని వెంకటేశ్వర రావు కెవి, రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పొన్నం కృష్ణయ్య సోమవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు



చింతల నరేష్, వెంకటరత్నం, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## సుందరయ్యకు నివాళులర్పించిన మారెళ్ళ లక్ష్మణరావు, జర్నలిస్టులు..



**తల్లాడ జనవరి 6 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
అన్నారుగూడెం గ్రామపంచాయతీ కార్మికుడు కొత్తపల్లి సుందరయ్య దశదినకర్మ సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా సీనియర్ జర్నలిస్టులు ఎండి బహుదూర్, దాసరి శ్రీనివాసరావు, సురేందర్ రెడ్డి, గొడ్ల బాబురావు హాజరై నివాళులు అర్పించారు. విజయ్ ను పరామర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో స్థానికులు వెంకటరత్నం,రాకేష్, నరసింహారావు తదితరులు ఉన్నారు.

## కుటుంబ కలహాలతో ఇంట్లో ఉరేసుకొని వ్యక్తి మృతి

**(సీ కే న్యూస్) చేగుంట :**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం నాగసాన్పల్లి గ్రామానికి చెందిన జింక కృష్ణ వయసు 45 సంవత్సరములు 15 సంవత్సరాల క్రితం దాతర్ పల్లి గ్రామానికి చెందిన అనితతో వివాహమైనది , జింక కృష్ణ త్రాగుడుకు బానిసై తరచు తన భార్యతో సంసార విషయంలో గొడవ పడేవాడు వీరికి ఒక కుమారుడు రిషిక్( 5) ఐదు సంవత్సరం,వీరి సంసార విషయంలోని గొడవల వలన మృతుడు జింక కృష్ణ తేదీ 6-1- 2025 నాడు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల మధ్యలో తన గుడిసెలు తనకు తానుగా చీరతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని మరణించడు, అన్న జింక ముత్యాలు, ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు




## 10వ తరగతి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల తో సమావేశం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06,**
శనివారం పివి కాలనీ సింగరేణి హై స్కూల్ నందు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఈజీఎస్ స్వరూప రాణి ఆధ్వర్యంలో పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రుల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా సింగరేణి కాలరీస్ జిఎం (ఎడ్యుకేషన్) జి. శ్రీనివాస్ మరియు పాఠశాల కరెస్పాండెంట్ మరియు డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సెక్రటరీ గుండా శ్రీనివాస్, 10వ తరగతి విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు అందించారు. విద్యార్థులు ఉన్న ఈ 75 రోజుల సమయాన్ని సద్వినియోగం చేసుకొని, మంచి పౌష్టిక ఆహారం తీసుకుంటూ కష్టపడి చదివి 100% ఉత్తీర్ణత సాధించాలని, మీ తల్లిదండ్రులకు, పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకోరావాలని కోరారు. అలాగే తల్లిదండ్రులకు పిల్లలకు ఇంటి వద్ద మంచి వాతావరణం కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయుని/ ఉపాధ్యాయులు కూడా 10వ తరగతి విద్యార్థి విద్యార్థులను మంచి గైడెన్స్ ఇచ్చి 100 శాతం ఫలితాలను సాధించాలన్నారు.
అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ ఎస్. రమేశ్ మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం అతి తక్కువ ఫీజుతో, అన్నీ సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందిస్తుందని, విద్యార్థులు కష్టపడి చదివి ఉజ్వల భవిష్యత్తుకు బాతాలు వేసుకుంటూ మీ తల్లిదండ్రులకు, సంస్థకు, మంచి పేరు తీసుకోరావాలని కోరారు.
అనంతరం సావిత్రిబాయి పూలేగారి 194వ జయంతిని పురస్కరించుకొని పాఠశాల హెచ్ఎం ఈజీఎస్ స్వరూప రాణిని సెక్రటరీ గుండా శ్రీనివాస్ మరియు కరెస్పాండెంట్ ఎస్ రమేశ్ సన్మానించారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయిని కల్యాణి , సింగరేణి పాఠశాల ఉపాద్యాయులు వేణు, లలిత, మమత రాజసింహ, ఇతర అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపాలెం ఊర చెరువు అభివృద్ధి పనుల నిమిత్తం తాసిల్దారును కలిసిన రోటరీ బృందం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06,**
నాగినేని ప్రోలు రెడ్డిపాలెం లో ఉన్నటువంటి ఊర చెరువును 30 లక్షల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేయాలని, మెనీ ట్యాంక్ బండ్ గా రూపొందించాలని సంకల్పించిన తాజా మాజీ గవర్నర్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి, ఈ చెరువును అభివృద్ధి పరచడానికి రోటరీ క్లబ్ ఆఫ్ గ్లోబల్ విజార్డ్స్ హైదరాబాద్ మరియు ఐటిసి ఇన్ భద్ర సారపాక రోటరీ క్లబ్ లకు గవర్నర్ గా అనుమతులు మంజూరు చేశారు. అందులో భాగంగానే జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జిల్లా కలెక్టర్ రోటరీ క్లబ్ వారికి కావలసిన అనుమతులు గ్రామపంచాయతీ నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ మంజూరి తదితర ప్రభుత్వ అనుమతులను ప్రతిఘటన పూర్తి చేసి ఇవ్వాల్సిందిగా స్థానిక తహసిల్దార్ కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే ఈరోజు రోటరీ ఇంటర్నేషనల్ 3150 జిల్లా తాజా మాజీ గవర్నర్ రో.డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ గ్లోబల్ విసార్ట్స్ అధ్యక్షులు రొటేరియన్ నంబూరి వెంకటరాజు మరియూ ప్రాజెక్ట్ కాంటాక్ట్ రోటేరియన్ సురేన్ పోరూరి లు బూర్గంపహాడ్ తహసిల్దారు నిజాముద్దీన్ ను కలిసి అనుమతులు తరితగతిన మంజూరు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అనుమతులు రాగానే చెరువు అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించేందుకు తమ సిద్ధంగా ఉన్నామని మార్చి లోపల పనులు పూర్తి చేయ సంకల్పించామని రోటరీ బృందం తాసిల్దార్ నిజాముద్దీన్ కి తెలియజేశారు.

## సినీ హీరోల అభిమానులు సమాజసేవ చేసి అభిమానాన్ని చాటాలి.

రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జనవరి 06,** సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు అభిమానుల నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన కొత్వాల. సినీ హీరోల అభిమానులు సమాజసేవ చేసి, తమ హీరో పై తమకున్న అభిమానాన్ని చాటాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు, సితార, బలగం గ్రూప్ నూతన సంవత్సర క్యాలెండర్ ను కొత్వాల ఆవిష్కరించారు. సోమవారం పాత పాల్వంచ లోని కొత్వాల స్వగృహం లో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం కొత్వాల మాట్లాడుతూ అభిమానులు వారి సినీ హీరోల ఆశయాలకను గుణంగా నడుచుకోవాలన్నారు. (కొత్వాల సన్మానించిన సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు అభిమానులు ఈ సందర్భంగా సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ బాబు ఫ్యాన్స్ కొత్వాల ను శాలువా, బొకేలతో ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపర్ స్టార్ కృష్ణ, మహేష్ సేన ఉపాధ్యక్షులు రాపాక కాంతరాజు, పట్టణ అధ్యక్షులు ఎస్ కె పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి దుర్గాప్రసాద్, జిల్లా ఆర్గనైజర్ కాంపాటి మహేష్, ట్రెజరర్ రవి, మహేష్ ఫ్యాన్స్ సిరాజ్, సాయి, రాజు, పాల్వంచ మండల అధ్యక్షులు సారయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, వీర కుమార్, పవన్, ఐ ఎన్ టి యు సి పట్టణ ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్, క్యాలెండర్ డిజైనర్ సాయిజీ, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల నోట్లో మట్టి కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.

- రైతు భరోసా కింది రూ.15వేలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం.
- ఏడాది కాలంగా రైతులకు బాకీ పడ్డ పైసలు తక్షణమే చెల్లించాలి.
- అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా నేటికీ రైతులకు భరోసా అమలు కాలే...
- ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదు.
- కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 06,**నాటి బిఆర్ఎస్ హయాంలో రైతును రాజును చేస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొట్టిందని, రైతు భరోసా కింది రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి రూ.12 వేలు మాత్రమే ఇస్తామని మోసం చేసిందని, అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా నేటికీ ఆరు గ్యారంటీ లు అమలు కావడం లేదని, ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదని, బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు చేస్తామని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సూచనల మేరకు కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను ఖండించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.15 వేలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అనేక వాగ్దానాలు చేసి, మాటలతో మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి ఆరో గ్యారెంటీ కింద ఇచ్చిన హామీని నెరవేర్చాలని, లేదంటే తన పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతు బంధు ఇవ్వరని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ముందే చెప్పారన్నారు. రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ఏడాది కాలంగా రైతులకు బాకీ పడ్డ రైతు భరోసాను తక్షణమే చెల్లించాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు.

# రైతుభరోసా రూ 15వేలు ఇవ్వాల్సిందే.

- టిఆర్ఎస్ పినపాక మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి



**సికె న్యూస్ పినపాక నియోజకవర్గం, జనవరి 6,** ఎన్నికల ముందు కాంగ్రెస్ హామి ఇచ్చిన ప్రకారం రైతుభరోసా క్రింద
ఎకరానికి పెట్టుబడి సహాయం రూ 15వేలు ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి అన్నారు. సోమవారం ఈబయ్యారం క్రాస్ రోడ్లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... ఆచరణ సాధ్యం కాని అనేక వాగ్దానాలు చేసి మాటలతో మభ్యపెట్టి అధికారం చేజిక్కించుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను
మోసం చేసారని ఆరోపించారు. రైతుభరోసా విషయంలో పూటకోమాట మాట్లాడుతూ రైతులను దగా చేస్తున్న రేవంత్ సర్కార్కు ఏ ఎన్నికలు వచ్చినా బుద్ది చెప్పడానికి ప్రజలు రెడీగా ఉన్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు పెట్టుబడి సహాయం అందించాల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనుగోటి
భద్రయ్య, భవాని శంకర్, వాసుబాబు, వెంకటరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కామేశ్వరరావు, జహంగీర్, నాసర్రెడ్డి, సత్యనారాయణలు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ-జి.యం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 06,**జిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో జి.యం కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో ఉపరితల గనుల పరిసర ప్రాంతల యువకులకు, భూనిర్వసితులకు, వారి పిల్లలకు వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ గా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ దరఖాస్తుకై కనీస అర్హతలు:
10 వ తరగతి ఉత్తీర్ణులై 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాలి. హెవీ గూడ్స్ వెహికల్ లైసెన్స్ నందు 3 సం.రాల అనుభవం కలిగి ఉండాలి.
ఆసక్తి గల నిరుద్యోగ యువకులు ఇల్లందు ఏరియా లోని యం.వి.టి. కార్యాలయంలో సంబంధించిన పత్రాల జిరాక్స్ లు (విద్యఅర్హత, కుల ధృవీకరణ పత్రం, వయసు నిర్ధారణ, చిరునామా, హెవీ మోటార్ లైసెన్సు) జోడించి ఈ నెల 15.01.2025 లోపు ధరఖాస్తులు అందజేయగలరని తెలిపారు.

# "చెమట చుక్కలకు తర్ఫీదు" పథకాన్ని ప్రారంభించిన ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు.

సింగరేణి యువతకు దేశ, విదేశాల్లో విద్య, ఉపాధి అవకాశాల పై అవగాహనే లక్ష్యంగా వినూత్న కార్యక్రమం.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 6,**సింగరేణి విస్తరించి ఉన్న కోల్ బెల్ట్ ప్రాంతంలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, స్థానిక యువతకు దేశ, విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల పై అవగాహన కల్పించి వారిని మంచి స్థానాల్లో నిలిపేలా ప్రోత్సహించేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు "చెమట చుక్కలకు తర్ఫీదు" పేరిట సింగరేణి యాజమాన్యం ఈ పథకానికి రూపకల్పన చేసింది. సోమవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం ఎదుట ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, మహ్మద్ అలీ షబ్బీర్లు ఈ పథకం లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశాన్ని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ వివరించారు. సింగరేణి కార్మికుల పిల్లలు కేవలం కార్మికులు గానో లేదా ఇతర చిన్న ఉద్యోగాల కే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేందుకు ఉన్న అవకాశాల పై వర్కు షాప్లు, సెమినార్లు, కెరీర్ గైడెన్స్‌ను ప్రముఖ నిపుణులతో సింగరేణి ప్రాంతంలో ఏర్పాటు చేయిస్తామన్నారు. దీనివల్ల జాతీయంగా, అంతర్జాతీయంగా ఉన్న అవకాశాలను వారు అందిపుచ్చుకొని వివిధ రంగాల్లో ఉజ్వల కెరీర్లను మలచుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్ కో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపూరి బ్రహ్మం కి సంతాపం తెలిపిన టేకులపల్లి మండల నాయకులు

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 06,**
సోమవారం కామ్రేడ్ ఏపూరి బ్రహ్మంగారి సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండల నాయకులు గూగులోత్ రామ్ చందర్. గూగులోత్ శ్రీను. అయిత శ్రీరాములు. గూగులోత్ హచ్చు. గూగులోత్ సోనీ పాల్గొన్నారు. కామ్రేడ్.ఏపూరి బ్రహ్మం విద్యార్థి.యువజన.భారత కమ్యూనిస్టు పార్టీ. వ్యవసాయ కార్మిక సంఘం. తెలంగాణ రైతు సంఘం. పార్టీ ఇల్లందు నియోజకవర్గ కార్యదర్శిగా. ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకుడిగా. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యుడుగా. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా



పార్టీకి ప్రజా సంఘానికి బలోపేతం ఎంతో చేశారని తెలిపారు. టేకులపల్లి మండల కమ్యూనిస్టు పార్టీ సమితి తరపున వారి కుటుంబ సభ్యులకు ప్రాకాడ సంతాప సానుభూతిని తెలియపరిచారు.

# లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 %ఙ% లో ఉత్తమ డిస్ట్రిక్ట్ చైర్మన్గా బుక్కినేని వెంకటేశ్వర్లు.



**సీకే న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గం** /సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 320 %ఙ% రీజియన్ ప్రాంతీయ సమ్మేళన అవార్డ్స్ కార్యక్రమంలో పటాన్ చెరువు లయన్స్ క్లబ్ సభ్యులు లైన్ బుక్కినేని వెంకటేశ్వర్లకు ఉత్తమ డిస్ట్రిక్ట్ చైర్మన్గా ఇంటర్నేషనల్ డైరెక్టర్ అతిధిగా లైన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు రీజన్ చైర్మన్ లైన్ కరుణాకర్ గౌడ్ చేతులమీదుగా అందజేసి అభినందించినారు ఈ సందర్భంగా తన సేవలను గుర్తించిన రీజియన్ చైర్మన్కు కృతజ్ఞతలు తెలియజేసినారు తన బాధ్యతలు మరింత పెరిగిందని అందులో భాగంగా తల్లిదండ్రులు లేని విద్యార్థులకు మరియు పేద విద్యార్థులకు తన సేవలు విస్తరిస్తానని అన్నారు.

# ప్రజా ఉద్యమాలను బలపరిచిన వారందరికీ అభినందనలు

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 06,**సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభల సందర్భంగా పార్టీ మహాసభల జయప్రదంకు కృషి చేసిన మహాసభ వాలంటీర్లకు, పార్టీ కార్యకర్తలకు, ఇల్లందు ప్రజానీకంకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు సిపిఎం పార్టీ తరపున విప్లవ జైజైలు పలుకుతూ, అభినందనలు తెలియజేస్తున్నామని సిపిఎం రాష్ట్ర నాయకులు పి. సోమయ్య, సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ఉద్యమాల అడ్డా ఇల్లందు గడ్డ లు సిపిఎం జిల్లా మహాసభలు డిసెంబర్ 20, 21 తేదీల్లో అత్యంత ఘనంగా విజయవంతంగా జరుపుకోవడం జరిగిందని ఈ మహాసభల జయప్రదంలో చిన్న, పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరు నడుం బిగించి కృషి చేసారని అన్నారు.
ఏ ఉత్సాహంతో మహాసభల విజయవంతంకు భాగస్వాములు అయ్యారో అదే ఉత్సాహంతో పార్టీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మహాసభలో తీసుకున్న నిర్ణయాల అమలుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలనీ అన్నారు. ముఖ్యంగా దేశంలో ప్రమాదకరంగా ఉన్న బీజేపీ మతోన్మాదంపై ఉక్కు పాదం మోపి పోరాటాల ద్వారా దేశ ప్రజానీకానికి కాపాడుకోవాలని అన్నారు. దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించకుండా మత ఉన్మాదం వైపు బీజేపీ ప్రభుత్వం తీసుకపోతుందని ప్రభుత్వ రంగాన్ని ఆదాని, అంబానీలకు ధరదత్తం చేస్తున్నారని ప్రభుత్వ రంగాన్ని రక్షించుకునే భాద్యత దేశ ప్రజలపై ఉన్నదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తూట్లు పొడుస్తున్నారని అన్నారు.
ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా జనవరి 25 నుండి 26 వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర మహాసభల జయప్రదంకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. జిల్లా మహాసభల జయప్రదంలో వాలంటీర్ల పాత్ర ప్రధానంగా ఉందని వారందరికీ రెడ్ సెల్యూట్ తెలియచేస్తున్నాం అని అన్నారు. ఈ అభినందన సభలో సిపిఎం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, ఏజె రమేష్, జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మాచర్ల గోపాల్, పగడాల నాగేశ్వరావు మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, సుల్తానా, ఖాదర్, మాదారపు వెంకటేశ్వర్లు, సంధ్య, సర్వన్, కోడెం బోస్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లందులో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 06,**
జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశానుసారం ఇల్లందు డిఎస్పి చంద్రభాను సారథ్యంలో ఇల్లందు పట్టణ పోలీస్సులు ఎస్ఐ నాగులు మీరా సిబ్బందితో కలిసి గోవింద్ సెంటర్ వద్ద వాహనదారులకు ప్రజలకు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఇల్లందు టౌన్ ఎస్ హెచ్ ఓ మాట్లాడుతూ.. జనవరి ఒకటి నుండి జనవరి 31 వరకు జాతీయ రోడ్ భద్రత వారోత్సవాలు జరుగుతున్నాయి. దానిలో భాగంగా ఈరోజు ఓవర్ స్పీడ్ పైన రాష్ డ్రైవింగ్ పైన అతివేగం ప్రమాదకరమని ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అని చెప్పడం జరిగింది.వాహనదారులు అతివేగంగా నడపడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించడం జరిగింది. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మద్యం త్రాగి వాహనాలు నడపరాదని, మానవ తప్పిదం వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మితిమీరిన వేగం హెల్మెట్ లేకుండా ప్రయాణించడం రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

## స్నేహితుని కుటుంబానికి మేమున్నామనే భరోసా



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 06**
తమతో చదువుకున్న స్నేహితుడు కష్టాల్లో ఉంటే తోటి స్నేహితులు ఆ కుటుంబానికి భరోసాగా నిలవడం అరుదు. కానీ ఆ స్నేహితుడికి మేమున్నామని ధైర్యం, అండగా ఉంటామని కొందరు స్నేహితులు ముందుకురావడం గర్వకారణం. ఇదే కోవలో తమతో విద్యనభ్యసించిన మిత్రుడు ఆరోగ్యం బాగాలేక మృతి చెందడంతో ఏదో ఒకరకంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని అనుకున్నారు ఆ తోటి మిత్రులు. ఇల్లందు పట్టణంలోని స్టేషన్ బస్తీకి చెందిన యుద్ధమూరి వెంకటేశ్వర్లు రెండు కిడ్నీలు చెడిపోయి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు సోమవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి, వారి స్నేహితుడి పాప పేరుపై రూ. 20 వేలను ఫిక్స్ చేసి బాండ్ ను అందజేశారు.అంతేకాకుండా తమతో చదివిన మరికొంత మంది స్నేహితులు సైతం వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందిన కుటుంబాలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడం జరిగిందని స్నేహితుడు పోరండ్ల సునీల్ తెలిపారు. తమతో పాటు చదువుకున్న స్నేహితులకు ఎలాంటి కష్టం వచ్చిన మిగిలిన స్నేహితులు కలిసి ఆయా కుటుంబాలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. అంతేకాకుండా తమ స్నేహితులకు ఎలాంటి కష్టం వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని పోరండ్ల సునీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ముద్దుల సునీల్, పి. నారాయణ, కిషన్, కుమారస్వామి, అశోక్, జానీ పాషా, కవిత, సరిత తదితరులు పాల్గొన్నారు

# భారీ ఎత్తున తరలి వచ్చిన కార్యకర్తలు సక్సెస్ అయిన రైతు భరోసా నిరసన కార్యక్రమం

ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇస్తామన్నది 15 వేలు..ఇప్పుడు ఇస్తున్నది 12 వేలు

పార్లమెంట్ ఎన్నికల ముందు రైతు రుణమాఫీ, నేడు స్థానిక ఎన్నికల ముందు రైతు భరోసా పథకాలపై మోసపూరిత ప్రచారాలు

కౌలు రైతులను ఎలా గుర్తిస్తారో చెప్పలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం

రైతులను అడుగడుగునా మోసం చేస్తున్నది నిజం కాదా?


అబద్ధాలు ఆడి అధికారంలోకి వచ్చాక ఆర్థిక పరిస్థితులు గుర్తొచ్చాయా ?

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదు

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులే గద్దె దించుతారు

షాద్ నగర్ రైతు నిరసన ధర్నాలో బీఆర్ఎస్ యువ నాయకుడు కేశంపేట మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్





**సి కే న్యూస్ షాద్ నగర్ :జనవరి 6:** సోమవారం షాద్ నగర్ తహసిల్దార్ కార్యాలయం ముందు రైతు భరోసానిధుల కోతపై నిర్వహించిన బీఆర్ఎస్ ధర్నాలో కేశంపేట మాజీ ఎంపీపీ బిఆర్ యువనేత రవీందర్ యాదవ్ మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు అడ్డగోలు హామీల నుంచి, అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నేడు మాటమరుస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన రైతులకు చేసింది ఏమీ లేదని, ఏ ఒక్క గ్రామంలో కూడా 100% రుణమాఫీ కూడా కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ముందు రైతు రుణమాఫీ పథకంతో ప్రజలను మోసం చేసే విధంగా ప్రచారాలు చేసి, ఎక్కడపడితే అక్కడ ఆయా ప్రాంతాల దేవుళ్లపై ఒట్లు వేసి, తీరా ఓట్లు వేయించుకున్నానంతరం రైతులను మోసం చేశారని, ఇదే తరహాలో మరో మారు రైతు భరోసా పథకం తో స్థానిక సంస్థల ఎన్నికల్లలో గెలవాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని, అన్నారు.మోసపూరిత ప్రయత్నాన్ని తెలంగాణ రైతులు గ్రహించారని చెప్పారు. ఎన్నికలకు ముందు రైతు భరోసా ద్వారా ఎకరం భూమికి 15వేల ను పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పి, నేడు 12000 ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేసినట్లు కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగా లేవని పదేపదే చెప్పడం కాంగ్రెస్ సీఎం కే చెల్లిందని, ప్రజలకు ఇచ్చే హామీల సమయంలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు తెలువవా? అని ప్రశ్నించారు. ఏ పథకం పేరు ఎత్తిన పట్టించుకునే దిక్కు లేదని, కనీసం ప్రజల సమస్యలపై కూడా దృష్టి పెట్టే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదని వాపోయారు. ఏడాది గడుస్తున్న తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు, ఇంటర్,డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఉపకార వేతనాలు, వృద్ధులకు 4000 పింఛన్లు, మహిళలకు 2500 ఆర్థిక సాయం వంటి పథకాలు ఏమయ్యాయి అని మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా నిధులు మంజూరు చేయకుంటే రైతులు తిరగబడతారని, కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరించారు. ఎన్నికలకు ముందు ఈ తరహా మోసపూరిత ప్రచారాలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎం.ఎస్. నటరాజన్, లక్ష్మీనారాయణ గౌడ్, మిట్టు నాయక్, దేవేందర్ యాదవ్, సత్యం, శ్రీధర్ రెడ్డి, హఫీజ్, లక్ష్మణ్ నాయక్, వీరేశం, తాండ్ర వెంకట్ రెడ్డి, బక్కన్న యాదవ్, జగదీశ్వర్ గౌడ్, రంగయ్య గౌడ్, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## మృతి చెందిన బాలిక కుటుంబాన్ని మాజీమంత్రి పరామర్శ....




**శ్రీరంగాపురం మండలం (సి కె న్యూస్ )**మృతి చెందిన బాలికకు మాజీమంత్రి పరామర్శించడం జరిగినది. శ్రీరంగాపురం.. మండల కేంద్రానికి చెందిన బొల్లెద్దుల కురుమూర్తి కూతురైన భార్గవి అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మంత్రి ఎస్ నిరంజన్ రెడ్డి శ్రీరంగాపురం వచ్చి మృతురాలు భార్గవ్ కి నివాళులర్పించారు. మృతి పట్ల మాజీ మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ తోడుగా ఉంటుందని ధైర్యం గా ఉండలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు....

## ధర్నాలకు సిద్ధమవుతుంది రైతులు కాదు బిఆర్ఎస్ ముసుగులో ఉన్న గూండాలు



- బిఆర్ఎస్ పార్టీ టక్కు టమారా విద్యలు ప్రజలు నమ్మరు..
- రైతులకు సంకెళ్లు వేసినోళ్ళు రైతుల కోసం ధర్నాల
- బిఆర్ఎస్ హయాంలో రైతు బంధు పేరిట ప్రజాధనం దుర్వినియోగం చేశారు
- చెట్లకు గుట్టలకు రోడ్లకు కూడా రైతుబంధు ఇచ్చారు.
- అప్పుడు లిక్కర్ దందా చేసిన లిక్కర్ రాణి
- ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకుంది
- బిఆర్ఎస్ టక్కు టమారా విద్యలను తెలంగాణ ప్రజలు నమ్మరు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**సి కే న్యూస్ షాద్ నగర్ :జనవరి 6:**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో స్వేచ్ఛ సమానత్వంతో ప్రజలు జీవిస్తున్నారని సుఖశాంతులతో ఉంటున్నారని షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ అయితే పదేళ్ళు రాష్ట్రాన్ని బిఆర్ఎస్ కల్వకుంట్ల కుటుంబం అప్పుల పాలు చేసిందని రాష్ట్రంలో గడ్డు పరిస్థితి ఉన్న కేబినెట్లో తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు రైతులకు 12,000 రూపాయలతో రైతు భరోసా ఇవ్వడం హర్షించదగ్గ విషయమని గతంలో రైతుబంధు పేరిట గుట్టలకు పుట్టలకు రోడ్లకు అమెరికాలో ఉన్న ఎన్నారైలకు కూడా కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం చేశారని అన్నారు రైతులకు రుణమాఫీతో పాటు వ్యవసాయం చేసే రైతన్నలకు రైతుబంధు రైతు భరోసా ఇస్తున్నామని ఇది రైతుల సమక్షంలోనే మేధావులతో అధికారులతో ప్రజాభిప్రాయం సేకరణ నిర్వహించి తీసుకున్న నిర్ణయం అన్నారు రైతుల ముసుగులో కొందరు బిఆర్ఎస్ కార్యకర్తలు చేస్తున్న ధర్నాలని అన్నారు ఇక ప్రస్తుతం పదైల్లో రాష్ట్రాన్ని వందల కోట్ల రూపాయలతో అప్పుల పాలు చేసి భ్రష్టు పట్టించిన లిక్కర్ రాణి మరో వేషంతో ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకుందని ఎక్కడ కూడా 10 ఏళ్లలో బీసీల గురించి మాట్లాడలేదనీ అన్నారు బిసిలపై ప్రేమ ఉంటే మీ పార్టీకి అధ్యక్షుడుగానో వర్కింగ్ ప్రసిడెంట్ గానో ఎన్నుకోండి చూద్దామన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి రాష్ట్ర కో ఆర్డినేటర్ పి.రఘు కొంకల్ల చెన్నయ్య పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలు-ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు జనవరి06 (సి కే న్యూస్)**కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలని కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు గుండెల్లో పెట్టి చూసుకుంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.పెద్దమందడి మండలం బుగ్గపల్లి తాండలో సోమవారం ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గిరిజన మహిళలు సాంప్రదాయ నృత్యాలు చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు నిరుపేదలందరికీ ఎంతగానో ఉపయోగపడతాయని గ్రామాల్లోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు పథకాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు.కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్,మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి,మాజీ ఎంపీటీసీ సత్య రెడ్డి,రామచంద్రయ్య గౌడ్,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,రమేష్ యాదవ్,స్థానిక నాయకుడు గోపాల్ నాయక్,గట్టు యాదవ్,టైలర్ రవి,రాఘవేందర్,బాలు,మంగ్యనాయక్,భీమ్ సింగ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎవసానికి ఎగవేత...

## పెబ్బేర్ లో బిఆర్ఎస్ నేతలు ధర్నా....




**పెబ్బేర్ మున్సిపాలిటీ జనవరి/ 6 (సి కే న్యూస్)**ఈ రోజు పెబ్బేరు మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు 15,000 రూపాయలు ఇవ్వాలని పెబ్బేరు మండల టౌన్ బి వనం రాములు ,దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించడం జరిగింది.పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అంటే కెసిఆర్ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక దండగ కాదు వ్యవసాయం పండగ అనేలా చేసి చూపించిన ఘనత కెసిఆర్ ది.ఎన్నికల వేల నేనేమన్న దేడ్డిమాక్ గానే రైతు బంధు ఏయక పోవడానికి అంటివి మరి సంవత్సరం కావస్తున్నా రైతుబంధు ఏయలే, అది ఏయకపోగా నువ్వు చెప్పిందే కదా ఎకరానికి 15,000 అని మళ్లీ ఇప్పుడు మాట మార్చి 12,000 అంటున్నావ్. కెసిఆర్ 10,000 ఇస్తుంటే బిచ్చగాలమా అని అంటివి, మరి నువ్వు చెప్పింది అన్న ఇవ్వు అంటే అది లేదు.నువ్వు చెప్పే మాటలకు అంతుఅదుపు లేదా?కల్యాణ లక్ష్మి కేసీఆర్ లక్ష అంటే నువ్వేమో లక్ష తులం అంటివి, రైతుబంధు కెసిఆర్ 10,000 అంటే నువ్వేమో 15,000 అంటివి, పెంక్షన్ లు 4,000 అంటే 6,000 అంటివి, రుణమాఫీ లక్ష అంటే 2 లక్షలు అంటివి, ఏ పని పరిపూర్ణంగా చేయకపోతివి మళ్లీ నిన్ను ఎగవేతల రెడ్డి అని అనాల్సిందే కదా అని నువ్వు ఇచ్చిన హామీలు అమలు అయ్యేవరకు బిఆర్ఎస్ తరుపున పోరాటాలు చేస్తాం అని హెచ్చరించడం జరిగింది.కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ కరుణశ్రీ వైస్ చైర్మన్ కర్రే స్వామి కౌన్సిలర్లు ఎల్లారెడ్డి %దీ=రా% నాయకులు పెద్దింటి వెంకటేష్ విశ్వరూపం శంకర్ నాయుడు రాజశేఖర్ గోవిందు నాయుడు మధు సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ యాదగిరి గట్టు మొగులయ్య రామన్ గౌడ్ గోవిందు నాయుడు వెంకటయ్య వేణు గోపాల్ బాలస్వామి శ్రీరాములు బీచుపల్లి రాజశేఖర్ గౌడ్ చెన్నయ్య బాలస్వామి రాముడు మూర్తి నాగిరెడ్డి పరమేష్నాయి సందీప్ మన్యం కొండల్ హర్షవర్ధన్ రెడ్డి గోకరి పబ్బ శేఖర్ గౌడ్ బస్వరాజ్ గౌడ్ వేణు వడ్డే సీను సురేష్ రాముడు రమేష్ సేకరాచారి తదితరులు పాల్గొన్నారు.